## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَيَسْتَخْلِفَنَّهُمْ فِي الْاَرْضِ كَمَا اسْتَخْلَفَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ

**అనువాదం:** మీలో విశ్వాసమును అవలంభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృఢ వాగ్ధానము చేసియున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధికారులుగా (ఖలీఫా) చేసినట్లు వారికి తప్పక భూమిపై అతడు ఉత్తరాధికారులుగా చేయును.

**( అన్నూర్: 56)**


بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ    نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ    وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

సంపుటి: **9**

సంచిక : **21**

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

**23 మే 2024 క్రీ, శ. 23 హిజ్రత్ 1403 హి, శ.**

**14 జుల్ ఖాయిద 1445 హి,ఖ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

---

అరబి భాషను నేర్చుకోండి. ఎందుకనగా అరబి భాష పరిజ్ఞానం లేకుండా ఖుర్ఆన్ మజీద్‌ను అర్థం చేసుకోవడం సాధ్యంకాదు. కావున అనువాదంను చదవడం కొరకు, సాధ్యమై నంత మేరకు కొంచం కొంచంగా అరబి భాషను నేర్చుకోవ దానికి ప్రయత్నించాలి.

నేను మీకు తెల్పు సత్యమేమనగా, తల్లి దండ్రులను వదిలి పెట్టిన వారెవ్వరు కూడ శుభములను పొందలేరు. కావున సదుద్దేశంతో, సద్భావనతో పూర్తి వినయ విధేయతలను ప్రదర్శిస్తూ అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స) భోధనలకు అనుగుణముగా నడుచుకొనుటకు సిద్ధముగా ఉండుము. వినక పోయినచో మీఇష్టం. నచ్చజెప్పడం మా బాధ్యత.

నా జమాఅత్ సభ్యులకు నేను చేయు ఉపదేశమే మనగా, అరబి భాషను నేర్చుకోండి. ఎందుకనగా అరబి భాష పరిజ్ఞానం లేకుండా ఖుర్ఆన్ మజీద్‌ను అర్థం చేసుకోవడం సాధ్యంకాదు. కావున అనువాదంను చదవడం కొరకు, సాధ్యమై నంత మేరకు కొంచం కొంచంగా అరబి భాషను నేర్చుకోవ డానికి ప్రయత్నించాలి. నేటి కాలంలో అరబి భాషను నేర్చుకో వడం కొరకు చాలా సులువైన మార్గాలు వెలుగులోకి వచ్చాయి. ఖుర్ఆన్ మజీద్ పారాయణం చేయడం ప్రతి ముసల్మానుడి కర్తవ్యం. అలాంటప్పుడు అరబి భాషను నేర్చుకోకుండా, జీవితమంతయు ఆంగ్లం మరియు ఇతర ఇతర భాషలను నేర్చుకుంటున్నచో దాని అర్థమేమిటి?. కాని ఇక్కడ గుర్తుంచు కోవలసిన విషయమేమనగా, ఇప్పుడున్నటు వంటి ప్రభుత్వం ఒక జాతిరూప ప్రభుత్వంగా ఏర్పడింది. కావున అట్టి జాతీయ ప్రభుత్వపు భాష కూడ జాతీయభాషగానే గుర్తింపు పొందు తుంది. కావున మీరు మీ భావాలను, ఆలోచనలను పూర్తి స్థాయిలో ప్రభుత్వానికి తెలియజేయడం కోసం ఆంగ్ల భాషను నేర్చుకోండి, ఆపై మీరు ప్రభుత్వంతో ప్రయోజనం పొందండి, ప్రభుత్వానికి మీరు సహకారాన్ని అందించండి.

దైవాదేశమే లేనిదే ఎవరికి ఎలాంటి ఇబ్బంది కల్గదు. దైవ సందేశహరులకు కూడ ఇబ్బందులు ఎదురైనాయి. కాని అవి ప్రేమారూపంను దాల్చి ఉంటాయి. వాటిలో ఒక విధమైన బోధనలు దాగి ఉంటాయి. ఆ కష్టకాలంలో దైవ ప్రవక్తలను అనుసరించు పవిత్ర అనుచర వర్గం తమ ఆచరణ, నడవడికల ద్వారా ఆ బోధనలను తెలియపరుస్తుంటారు. కాని కొందరికి దరిద్రం పట్టుకుంటుంది. అది వారు చేసుకున్న కృతాపరాధ ఫలితమే. మన్య్యఅమల్ మిస్ఖాల జర్రతిన్ షర్రయ్యరహు (జిల్‌జాల్:9) కావున మానవుడు ప్రాయశ్చిత్తం, పాశ్చాత్తాపం చేసుకుంటు ఉండాలి. అంతేగాక దుష్కార్యములు హద్దులు మీరకుండా చూసుకుంటూ ఉండాలి. లేనిచో దేవుని ఆక్రోషానికి బలైపోతారు.

దేవుడు ఎవరిపైనైన తన అనుగ్రహాన్ని కురిపించదల చినచో సాధారణముగా ప్రజల హృదయాలలో అతనిపట్ల ప్రేమా భిమానాలను కల్గిస్తుంటాడు. కాని ఎప్పుడైతే మానవుడు తన దుష్కార్యములలో హద్దులు మీరుతాడో అప్పుడే ఆకాశంపై అతనికి వ్యతిరేక గాలులు వీచును, ఆపై అల్లాహ్ తాలా అభిష్టము మేరకు ప్రజల హృదయాలు కఠినముగా మారును. అప్పుడు వెంటనే ప్రాయశ్చిత్తం, పాశ్చాత్తాపం చెందుతూ దేవుని సన్నిధిలో మోకరిల్లుచూ అభయమును కోరుకున్నచో లోలోననే మరల కనికరం పుట్టకొచ్చును. ప్రజల హృదయాలలో అతని పట్ల ప్రేమాభిమానపు భీజం వేయబడుననే విషయం ఎవరికి తెలియదు. మొత్తానికి ప్రాయశ్చిత్తం, పాశ్చాత్తాపంలు వ్యర్థం కానటువంటి ఔషదాలు. (మల్ఫూజాత్ సం। 1, పుట 270).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి ఇలా ఉల్లేఖించారు: హుజూర్ (స) నమాజ్ సల్పుచున్న సమయంలో నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాంను తెలుపే వాడిని, అందుకు హుజూర్ (స) నాకు సమాధానం కూడ ఇచ్చేవారు. కాని మేము ఎబిసీనియా ప్రస్థానం నుండి తిరిగి వచ్చిన తరువాత మరల నేను హుజూర్ (స) నమాజ్‌లో ఉండగా సలాంను తెలుపగా, ఈ సారి హుజూర్ (స) సమాధానం ఇవ్వలేదు. కాని (తరువాత) " నమాజ్ కూడ భక్తి శ్రద్ధలతో కూడినది" అని అన్నారు.

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఒక పనిమీద నన్ను పంపించారు. నేను వెళ్ళాను. నేను ఆ పనిని పూర్తి చేసుకొని వచ్చాను. ఆపై దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు చేరుకొని సలాంను తెలుపగా, హుజూర్ (స) నాకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. అప్పుడు నా మనస్సులో కల్గిన ఆలోచనలు అల్లాహ్‌కే తెలియును. నేను నా మనస్సులో " నేను ఆలస్యం చేసినందుకే బహుశా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నావట్ల కోపంగా ఉన్నారు కావచ్చును" అని భావించాను. ఆ తరువాత మరల నేను హుజూర్ (స)కు సలాంలు తెలిపాను. అయినా కూడ హుజూర్ (స) ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. అప్పుడు నా మనస్సు ఇంకా ఎక్కువ బాధపడింది. ఆ తరువాత నేను మరల సలాంను తెలుపగా, అప్పుడు హుజూర్ (స) నాకు సమాధానం ఇచ్చారు. ఆపై " నేను నమాజ్ సల్పుచున్నాను, అందుకే సమాధానం ఇవ్వలేదు" అని తెలిపారు.

వివరణ: హజ్రత్ సయ్యద్ జైనులాబిద్దీన్ వలి ఉల్లాహ్ షా గారు రహ్మ ఇలా తెలిపారు. కొందరు ధర్మశాస్త్రజ్ఞుల అభిప్రాయం ప్రకారం సలాంకు సమాధానంను దుఆ రూపంలో మనస్సులో ఇచ్చుకోవచ్చును. అనగా నోటి నుండి వ అలైకుం అస్సలాం అని ఉచ్చరింకుండా మనస్సులో గాని, సంకేతాల ద్వారా గాని సమాధానం ఇవ్వవచ్చును. కాని ఈ విధానాన్ని కూడ ఇమాం బుఖారి గారు పూర్తిగా ఖండించారు. కథనపు సంఖ్య 1216, 1217ల ద్వారా తెలియు నదేమ నగా, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్‌ను పూర్తి చేసిన తరువాతనే సమాధానం ఇచ్చారు. ఇదే సరైన విధానమని అధికుల అభిప్రాయం.

---

మానవులు విధించే శిక్షలు శరీరాన్ని ప్రభావితం చేస్తాయి కాని మనస్సును చలింపజేయలేవు.....కాని అల్లాహ్ తాలా హృదయాలపై ఆధిక్యత గలవాడు. కావున అతని శిక్షలు కేవలం శరీరాన్నే కాకుండా మనస్సును కూడ చలింపజేస్తుంటాయి.

యూనూస్ అధ్యాయానికి చెందిన 55వ సూక్తిని విశ్లేషిస్తూ సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహు స్సాని రజియల్లాహు అన్‌హు ఇలా తెల్పుచున్నారు: మానవుని స్వభావం ఎలాంటిదనగా, అది శిక్షను రెండు రకాలుగా ప్రభావితం చేసుకుంటుంది. అనగా శిక్షించడం వలన కొందరు వ్యక్తులు అహంను ప్రదర్శిస్తూ ఎదుర్కొనుటకు ప్రయత్ని స్తుంటారు, మరికొందరు క్రుంగిపోతారు. కాని అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. మేము విధించే శిక్షలు అనుమా నస్పదముగా ఉండవు. అది తప్పకుండా తన ప్రభావనం చూపిస్తుంది. మేము విధించే శిక్షలకు ఎంతటి వారలైన తట్టుకోలేక పెడబొబ్బలు పెడుతుంటారు. ఎవరిలో కూడ అహం మిగిలి ఉండదు. అందుకు కారణం ఏమిటనగా, మానవులు విధించే శిక్షలు శరీరాన్ని ప్రభావితం చేస్తాయి కాని మనస్సును చలింప జేయలేవు. కేవలం పిరికి వారు మాత్రమే తమ బలహీన స్వభావం వలన భయభ్రాంతులకు గురవుతుంటారు. కాని అల్లాహ్ తాలా హృదయాలపై ఆధిక్యత గలవాడు. కావున అతని శిక్షలు కేవలం శరీరాన్నే కాకుండా మనస్సును కూడ చలింపజేస్తుంటాయి. ఈ విధముగా మనస్సును పవిత్రం చేయడం జరుగుతుంది. అందుకే అల్లాహ్ తాలా "మేము విధించే శిక్షలు హృదయాన్ని కూడ చలింపజేయునట్లు ఉంటాయని, అందుకే ఎవరినైతే శిక్షించడం జరుగుతుందో వారు అన్ని రకాల త్యాగాలను సమర్పించుకొని తమను తాము కాపాడుకొనుటకు సిద్ధముగా ఉంటారని" తెలిపాడు. బాహ్య కారణాలు కూడ దైవశిక్షపట్ల భయభ్రాంతులకు గురి చేయును. దేవుడు ఎల్లప్పుడు సందర్భాను కూలముగానే శిక్షించును. అందువలనే అతని మనస్సు ఆ శిక్షకు ప్రభావిత మవుతుంది. మానవులు విధించే శిక్షలలో తప్పిదాలు ఉంటాయి. కావున వారికి విధించే శిక్ష దౌర్జన్య పూరితమని వారు భావించి నప్పుడు వారి మనస్సులు ఎదురించడానికి సిద్దపడుతాయి.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఇబ్నే ఖమిఅ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అమరుడిని చేశానని భావించినప్పుడు అతడు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అమరుడైయ్యారని ప్రచారం చేశాడు. ఇలా ప్రచారం చేసింది దెయ్యం అని, అది జుఆఅల్ లేదా జుఅయిల్ బిన్ సురాఖా రూపంలో వెలువడిందని కూడ చెబుతుంటారు.

ఈ పిలుపును విన్న తరువాత అన్సారు ముసల్మానులకు చెందిన ఒక వర్గం ముందుకు వచ్చారు, వారు హజ్రత్ సాబిత్ రజితో కలిసి, ఖాలిద్ బిన్ వలీద్, ఇక్రమా బిన్ అబూ జహల్, అమర్ బిన్ ఆస్, జిరార్ బిన్ ఖత్తాబ్ లు ఉన్నటు వంటి అన్యారాధుల వర్గంపై దాడి చేశారు. ముసల్మానుల ఈ చిన్న వర్గం తమపై దాడి చేయడాన్ని చూసిన ఖాలిద్ బిన్ వలీద్ వారిపై భీకరమైన ప్రతిదాడికి దిగాడు. అలా అతడు సాబిత్ బిన్ దహ్‌రాహ్ రజిను మరియు వారి అన్సారు మిత్రులను హతమార్చి అమరులను చేశాడు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా తెలిపారు: ఇలాంటి దాడి జరుగుతుందని ముసల్మానులు ఏ మాత్రం ఊహించలేదు. అందుకే వారికి ఒక్కసారిగా భయాందోళనలు కలిగాయి. పైగా సైన్యం మొత్తం చెల్లాచెదురైనందున వారు శత్రువులను ఎదుర్కొనలేక పోయారు. మైదానాన్ని అవిశ్వాసులు ఆధీనపర్చుకున్నారు. అనుచ రులలలో అధికులు దిక్కుతోచని స్థితిలో, ఆందోళనతో మదీనా వైపు పరుగెత్తిపోయారు. ఆ క్రమంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపంలో కేవలం 12 మంది అనుచరులు మాత్రమే ఉన్నారు. మరొక సందర్భములో 12 మంది కాకుండా కేవలం 3గురు అనుచరులు మాత్రమే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద మిగిలిపోయారు.

ఖురైష్‌లు కొంచం వెనుకకు జరుగగానే, మైదానంలో ఉన్నటు వంటి ముసల్మానులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గుర్తించి, వెంటనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపంకు చేరుకున్నారు. అప్పుడు హుజూర్ (స) తమ అనుచరుల బృందంతో నెమ్మది నెమ్మదిగా ఉహద్ పర్వతపు శిఖరముపైకి చేరుకొని ఒక సురక్షితమైన కొండచర్యలో విశ్రాంతి తీసుకోసాగారు.

పాలస్తీనా ప్రజల కోసం ప్రార్థించాలని నేను నిరంతరం గుర్తు చేస్తున్నాను. ముస్లిం దేశాల స్థితి ఏమిటంటే, పాలస్తీనా ప్రజలకు సహాయం చేయడానికి ఏకం కాకుండా, వారు తమలో తాము పోరాడటం ప్రారంభించారు. పాకిస్థాన్, ఇరాన్ మధ్య వివాదం మొదలైందని, ఇద్దరూ ఒకరిపై ఒకరు బాంబులు వేసుకున్నారని సమాచారం. దీంతో ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతోంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ముస్లిం దేశాలకు మరియు నాయకులకు జ్ఞానం మరియు అవగాహనను ప్రసాదించాలని ప్రార్థించండి. వారి కోసం ప్రార్థించండి, సర్వశక్తిమంతుడైన అల్లా వారికి వారి ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోగల సామర్థ్యాన్ని ప్రసాదించుగాక మరియు వారు ఒక్కటిగా ఉండునట్లు చేయుగాకా!.

**"సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 19 జనవరి 2024 ( 19 సులహ్ 1403) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిఫోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం" ను (అల్ ఫజల్ ఇంటర్నేషనల్ లండన్ పత్రిక సౌజన్యంతో బదర్ పత్రిక ప్రచురిస్తుంది.)**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఉహద్ యుద్ధంను గూర్చిన ప్రస్తావన కొనసాగుచున్నది. ఈ క్రమంలో మరిన్ని వివరాలు ఈ విధముగా గలవు. ముందుగా తెల్పినట్లుగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినట్లుగా శత్రువులు ప్రచారం చేశారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరుడైనారనే వార్తను ఎవరు ప్రచారం చేసినా, ఆ సమయంలో ముసల్మానులు ఆ వార్తను విన్న తరువాత ముసల్మానుల పరిస్థితి ఎలా ఉన్నది?.

ఈ అంశంను గూర్చి వివరాలు ఇలా గలవు. ఇబ్నే ఖమిఅ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అమరుడిని చేశానని భావించినప్పుడు అతడు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అమరుడైయ్యారని ప్రచారం చేశాడు. ఇలా ప్రచారం చేసింది దెయ్యం అని, అది జుఆఅల్ లేదా జుఅయిల్ బిన్ సురాఖా రూపంలో వెలువడిందని కూడ చెబుతుంటారు.

జుఆఅల్ ప్రారంభ స్వచ్ఛమైన ముసల్మానులలో ఒకరు. పైగా సుఫ్ఫా అనుచరులలో కూడ ఒకరు. వారి పేరును రసూలుల్లాహ్ సల్లల్లాహు ఖందఖ్ యుద్ధ సమయంలో ఉమర్‌గా మార్చినారు. మొత్తానికి ఈ ప్రచారాన్ని వినడంతో ప్రజలు జుఆల్‌పై దూకి అతనిని హతమార్చినారు. నిజానికి అతడు తాను ప్రచారం చేయలేదని విన్నవించుకోసాగాడు. నేను ఎలాంటి ప్రచారం చేయలేదుని వారు ప్రకటించుకున్నారు. అంతేగాకా ఖవ్వాత్ బిన్ జుబైర్ మరియు అబూ బుర్దా లు కూడ ఈ ప్రచారం జరిగిన సమయంలో వారు తమ ప్రక్కన ఉండి పోరాడుతున్నారు అని సాక్ష్యాన్ని ఇచ్చారు. అనగా వారు మాతో పాటుగా శ్రతువులతో పోరాడుచున్నారు అని సాక్ష్యాన్ని ఇచ్చారు. మరికొందరు మాత్రం ప్రచారం చేసింది అజబ్బుల్ అఖబ అని, అతడు మూడు సార్లు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరుడైనారని ప్రచారం చేసినాడని పేర్కొన్నారు. ప్రచారం చేసిన వ్యక్తిని గూర్చి అనేక కథనాలు గలవు. బహుశా అనేక మంది అనేక కోణాలలో చూడవచ్చును. చాలా మంది ప్రచారం చేసి ఉండవచ్చును. అనగా ఇబ్నే ఖమిఅ మరియు ఇబ్లిస్ మరియు అజబ్బుల్ అఖబకు చెందిన వారిలో ఏవరైన కావచ్చు. దుష్ట స్వభావం గల వ్యక్తులు ఎవరైన అలా తప్పుడు ప్రచారం చేసి ఉండవచ్చును.

ఈ వార్త విస్తరించడంతో ముసల్మానులో కొందరు " ప్రస్తుతం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు. కావున మీరు మీ జాతి ప్రజల వద్దకు తిరిగి వెళ్ళండి వారు మీకు అభయాన్ని ఇస్తారు" అని ఇతరులకు సలహా ఇచ్చారు. అందుకు మరికొందరు ముసల్మానులు " ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనచో ఏమైంది?, మీరు మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకవచ్చిన ధర్మము మరియు అందించిన సందేశము కొరకు మీరు కూడ అమరులై మీ దేవుని సన్నిధికి చేరునంత వరకు పోరాటం చేయరా?." అని ప్రశ్నించారు.

హజ్రత్ ఉస్మాన్ బిన్ దహ్‌రాహ్ రజి అన్సారులతో ఇలా అన్నారు. ఓ అన్సార్ వర్గీయులారా! ఒకవేళ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనచో ఏమైంది?. మీ అల్లాహ్ సజీవుడు. అతనికి ఎన్నడు మరణం రాదు. కావున మీరు

మీ ధర్మను కాపాడుకొనుటకు యుద్ధం కొనసాగించండి. అల్లాహ్ తాలా నిశ్చయముగా మీకు విజయాన్ని, అధికారాన్ని అనుగ్రహించును.

ఈ పిలుపును విన్న తరువాత అన్సారు ముసల్మానులకు చెందిన ఒక వర్గం ముందుకు వచ్చారు, వారు హజ్రత్ సాబిత్ రజితో కలిసి, ఖాలిద్ బిన్ వలీద్, ఇక్రమా బిన్ అబూ జహల్, అమర్ బిన్ ఆస్, జిరార్ బిన్ ఖత్తాబ్ లు ఉన్నటు వంటి అన్యారాధుల వర్గంపై దాడి చేశారు. ముసల్మానుల ఈ చిన్న వర్గం తమపై దాడి చేయడాన్ని చూసిన ఖాలిద్ బిన్ వలీద్ వారిపై భీకరమైన ప్రతిదాడికి దిగాడు. అలా అతడు సాబిత్ బిన్ దహ్‌రాహ్ రజిను మరియు వారి అన్సారు మిత్రులను హతమార్చి అమరులను చేశాడు. **(సీరతుల్ హలబియ్యత్, సంపుటి 2, పేజి 489-490, దారుల్ మాఅరుఫత్ బేహ్‌రూత్ లిబ్నాన్ 2012)**

అట్టి క్లిష్ట పరిస్థితులను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు సీరత్ ఖాతమున్నబియ్యాన్ (స)లో ఈ విధముగా వ్రాసారు: " ఆ సమయంలో ముసల్మానులు 3 భాగాలలో విడిపోయారు. వారిలో ఒక వర్గం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు అనే వార్త వినగానే యుద్ధ మైదానంను వీడి వెళ్ళిపోయారు. కాని వారి సంఖ్యా చాలా తక్కువగా ఉన్నది. వారిలో హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి కూడ ఉన్నారు. కాని ఖుర్ఆన్ షరీఫ్‌లో ఈ అంశంను గూర్చి ప్రస్తావించడం జరిగింది. ఆ ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా, వారి మనస్సులో ఉన్నటు వంటి పటిష్టమైన విశ్వాసం, స్వచ్ఛతను దృష్టి యందుంచుకొని అల్లాహ్ తాలా వారిని క్షమించి వేశాడు. అలా వెళ్ళిపోయిన వారిలో కొందరు మదీనా వరకు చేరుకున్నారు. అలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు అనే తప్పుడు వార్త మరియు ఇస్లామీయ సైన్యం యొక్క క్లిష్ట పరిస్థితిని గూర్చిన సమాచారం మదీనా వరకు చేరుకున్నది. ఫలితముగా నగరం మొత్తం గందరగోళ వాతవరణం ఏర్పడింది. ముసల్మాను పురుషులు, స్త్రీలు, పిల్లలు, వృద్ధులు తీవ్ర దు:ఖంతో నగరం నుండి బయటికి వచ్చి ఉహద్ మైదానం వరకు పరుగులు తీశారు. కొందరు చాలా వేగంగా పరిగెత్తి యుద్ధ మైదానం వరకు చేరుకున్నారు. వారు అల్లాహ్ పేరును నినాదిస్తూ యుద్ధం చేయుటకు శత్రువుల సైన్యంలోకి చొరబడినారు. " అనగా వారు యుద్ధం చేయడం ప్రారంభించారు. " ఇక రెండవ వర్గీయులను చూసినచో వారు యుద్ధ మైదానం నుండి వెళ్ళలేదు కాని, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైన వార్తను విని ధైర్యాన్ని కోల్పోయి ప్రక్కకు కూర్చున్నారు. ఇకపై యుద్ధం చేయడంలో అర్థం లేదని భావించసాగారు. అందుకే వారు యుద్ధ మైదానంను వీడి ప్రక్కకు వెళ్ళి తమ మోకాళ్ళ మధ్యలో తలలు పెట్టుకొని కూర్చున్నారు. ఒక మూడవ వర్గంను చూసినచో వారు పోరాడుతూనే ఉన్నారు. వారిలో కొందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు ప్రక్కల ఏకమై శత్రువులతో పోరాడుతున్నారు. అసాధారణమైన విధానంలో విరోచితముగా పోరాడుతున్నారు. కాని వీరందరు అధిక సంఖ్యలో ఉన్నప్పటికి యుద్ధ మైదానంలో మాత్రం విడివిడిగానే పోరాడుతున్నారు.

వారికి మరియు రెండవ వీర్గయులకు ఎప్పుడైతే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలతో ఉన్నారని తెలిసిందో అప్పుడు పిచ్చివారి వలే పోరాడడం ప్రారంభించారు, అలా పోరాడుతూనే వారందరు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపంనకు చేరుకన్నారు.

ఆ సమయంలో యుద్ధ పరిస్థితి ఎలా ఉన్నదనగా, ఖురైష్‌ల సైన్యంను చూసినచో సముద్రపు అలల వలే ఉప్పొంగుతూ నలువైపుల నుండి ముందుకు వస్తున్నది. యుద్ధ మైదానంలో నలువైపుల నుండి రాళ్ళు మరియు బాణాల వర్షం కురుస్తుంది. వీరాభిమానులు ఆ ఆపదను అంచనవేస్తూ వెంటనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రక్కకు చేరుకొని తమ శరీరాలను అడ్డుపెట్టి హుజూర్ (స) ముఖము మరియు శరీరమును కప్పిఫుచ్చారు. అయినా కూడ అప్పుడప్పుడు దాడుల తీవ్రత అధికమైనప్పుడు ఈ కొంత మంది అనుచరులు అటు ఇటు నెట్టివేయ బడేవారు. ఇలాంటి పరిస్థితులలోనే కొన్ని సందర్భాలలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగా మిగిలిపోయేవారు. ఇలాంటి ఒకానొక సందర్భములోనే హజ్రత్ సఅద్ బిన్ అబీ వకాస్ రజి గారి విగ్రహారాధకుడైన సోదరుడు ఉత్బా బిన్ అబీ వకాస్ ఒక రాయిని గురి చూసి విసరగా అది హుజూర్ (స) ముఖమునకు తగిలింది. దాని వలన హుజూర్ (స) గారి ఒక దంతము విరిగిపోయింది. పెదాలు కూడ గాయపడ్డాయి. ఈ గాయం నుండి తేరుకోక ముందే మరొక రాయిని అబ్దుల్లాహ్ బిన్ షహాబ్ విసిరినాడు. ఆ రాయి హుజూర్ (స) గారి నోదుటిని గాయపర్చింది. మరికొద్ది సమయంలోనే మూడవ రాయిని ఇబ్నే కమీఅ విసిరాడు. ఆ రాయి హుజూర్ (స) గారి చెంపకు తగిలింది. దాని వలన హుజూర్ (స) ధరించిన శిరస్త్రావణం యొక్క రెండు మేకులు హుజూర్ (స) గారి చెంపకు గ్రుచ్చుక పోయాయి. సఅద్ బిన్ అబీ వకాస్ రజికు తన సోదరుడైన ఉత్బా చేసిన పని తెలిసినప్పుడు వారు రజి చాలా కోపగ్రస్తుడైనారు. అందువలన ఇలా అన్నారు. ఉహద్ యుద్ధంలో ఉత్బాను హతమార్చాలని వచ్చినంత కోపం నాకు మరేవరి విషయంలో మరే యుద్ధంలో రాలేదు. " **(సీరత్ ఖాతమున్నబియ్యాన్ (స), రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 493-494)**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఒకచోట దుఆ ఆమోదం పొందునట్టి తత్వంను తెలుపుచున్నారు. ఆ విషయాన్ని తెల్పుచూ హుజూర్ (రజి) చాలా వివరముగా ఉహద్‌లో జరిగిన ఘటనను కూడ ప్రస్తావించారు.

హుజూర్ (రజి ఇలా తెలిపారు: " నేను తెల్పినట్లుగా ఒకవేళ ఆంగ్లేయుల జాతి స్వచ్ఛమైన మనస్సుతో ఏకేశ్వర ఆరాధన చేస్తూ నన్ను దుఆలు చేయమని వేడుకున్నచో వారికి తప్పకుండ విజయం లభిస్తుంది. " ఇది 1940లో రెండవ ప్రపంచ యుద్ధ సమయంనాటి ఘటన. మొత్తానికి హుజూర్ (రజి ) ఒకవేళ వారు నన్ను వారి పక్షమున దుఆ చేయమని కోరినచో వారికి తప్పకుండా విజయం చేకూరుతుంది అని తెలిపారు. " ఈ విషయం దేవుని భవిష్యవాణులు మరియు దైవ గ్రంథము మరియు నా దైవ స్వప్నాలకు అనుగుణముగా ఉన్నటు వంటి విషయం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఈ జాతి వారికొరకు చాలా దుఆలు చేశారు. కాని వారి జాతి ప్రజలు దేవుని సింహాసనంపై ఒక మానవున్ని కూర్చోబెట్టారు. అందుకే అల్లాహ్ తాలా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. " అనగా హజ్రత్ ఈసా (అ)ను దేవుని కుమారుడిగా పేర్కొనసాగారు. అందుకే వారు ఇబ్బందులకు గురి అవుతున్నారు. దుఆలు వారి కోసం చేయబడి ఉన్నాయి. ఆ తరువాత హుజూర్ (రజి ) పైఘామీయులను గూర్చి ఇలా తెలిపారు. " పైఘామీయులు ఒకవేళ వ్యతిరేకించినచో వ్యతిరేకించవచ్చును. " అనగా పైఘామీయుల అభిప్రాయం హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ప్రస్తావించిన విషయానికి భిన్నముగా ఉన్నది. మొత్తానికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. " కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి కోసం చేసిన దుఆలు వారి పక్షంలో పూర్తి గావించడానికి వారి అన్యారాధానయే అడ్డు వస్తున్నది. ఒకవేళ ఈ అడ్డంకి తాత్కాలికముగా గాని లేదా శాశ్వతముగా గాని దూరమైనచో వెంటనే ఈ దుఆలు వారి పక్షమున పూర్తి గావించబడుతాయి. నేను ఎన్నో దైవ స్వప్నాలను చూశాను. నా దుఆల వలన వారి ఆపదలు దూరం గావించబడుతాయి. కాని అంత మాత్రమున నేను ఏ దుఆలు చేసిన కూడ అవి స్వీకరించబడుతాయి అని దాని అర్థకాదు. ఒకవేళ నా ఆదీనంలో ఈ అంశం ఉన్నచో, మనపై వచ్చే ఆపదలను నేను ఎందుకు దాటవేయలేక పోతాను. ఖుర్ఆన్ కరీంలో ఈ విధముగా గలదు. అవిశ్వాసులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా విన్నవించు కున్నారు. ఒకవేళ మీరు చెప్పినట్లుగా అల్లాహ్‌తో మీకు ఇంత సామీప్యత ఉన్నచో మరి మీరెందుకు సఫలీకృతులు అవడం లేదు. అందుకు అల్లాహ్ తాలా ఇలా సమాధానం ఇచ్చాడు. ఓ ముహమ్మద్ (స)! నీవు వారితో ఇట్లనుము. ఒకవేళ నా ఆదీనంలో ఈ విషయం ఉన్నచో నేను అన్ని శ్రేష్టతలను నా కోసం ఎందుకు ఏకం చేసుకోలేను?.

కావున ఒకవేళ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికే ఇది చట్టబద్ధం కానిచో " అనగా హుజూర్ (స) గారి అన్ని దుఆలు ఆమోదించబడడం. " అలాంటప్పుడు మరి నా కొరకు ఎలా సాధ్యమవుతుంది?. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు ఇదే చట్టబద్ధమైనప్పుడు అనగా అల్లాహ్ తాలా దుఆలను స్వీకరించుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉంటాడు మరియు ఏదేని సంకేతము ద్వారా హుజూర్ (స) గౌరవాన్ని కాపాడడం కొరకు అతడు తప్పకుండా దుఆలను ఆమోదించుటకు సిద్ధముగా ఉన్నచో మరి అతడు నా కోసం మరియు ఇతరుల కోసం అట్టి సిద్ధాంతంనకు భిన్నముగా ఎందుకు నడుచుకుంటాడు?. ఒకవేళ ఆంగ్లేయులు తలచుకున్నచో వారు మనలను ఉరి తీయు శక్తిని కల్గియున్నారు. లేదా బంధీలుగా బంధించేవారు. వాస్తవానికి వారు ఇప్పుడు శత్రువులకు పోటిగా చూసినచో చాలా బలహీనముగా కనిపిస్తున్నారు. " ప్రపంచ యుద్ధ సమయంలో వారి పరిస్థితి చాలా బలహీనముగా ఉండేది. " అయినా కూడ వారి విషయంలో నా వాగ్దానం ఏమిటనగా, నా దుఆ వలన వారి కష్టములు తొలిగిపోగలవు. ఎందుకనగా ఆంగ్లేయులు మనపై సృష్టి ధర్మమునకు అనుకూలంగానే ఆధిక్యతను కల్గియున్నారు. కావున ఈ విషయంలో దుఆ ఆమోదించబడడం కూడ మరొక సృష్టి ధర్మమును అనుసరించే జరుగును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను బంధించాలని ఈరాన్ చక్రవర్తి భావించాడు. కాని ఇంకా పట్టుకోవడానికి మనుషులు

రాకముందే, కేవలం ఆ విషయాన్ని తెలియజేయడానికి యమన్‌కు చెందిన గవర్నర్ సైనికులను వచ్చినందుకే హుజూర్ (స) వారితో మీరు వెళ్ళిపోండి!. మేము రాము. ఎందుకనగా మీ దేవున్ని మా దేవుడు చంపివేశాడు అని నేను చెప్పినట్లుగా మీ గవర్నర్‌కు మీరు చెప్పండి అని అన్నారు. అల్లాహ్ తాలా ఆ చక్రవర్తి కొడుకును రెచ్చగొట్టాడు. ఫలితముగా అతడు తన తండ్రిని చంపివేశాడు. కాని ఉహద్ యుద్ధంలో శత్రువులు హుజూర్ (స)పై దాడులు చేశారు. రాళ్ళను విసిరినారు. ఫలితముగా హుజూర్ (స) దంతములు విరిగిపోయాయి. తలకు గాయమైనది. కిరీటం యొక్క మేకులు చెంపలకు గ్రుచ్చుకున్నాయి. హుజూర్ (స) సృహ తప్పి పడిపోయారు. హుజూర్ (స) పైన మరికొందరు గాయపడిన అనుచరులు పడిపోయారు. హుజూర్ (స) అమరులైనారు అని అనుచరులు భావించారు.

ఒకవేళ ఇప్పుడు ఎవరైన " నిజానికి అల్లాహ్ తాలాకు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి గౌరవ మర్యాదలే ముఖ్యమైనందునే అతడు హుజూర్ (స) కొరకు ఈరాన్ చక్రవర్తినినే చంపించాడు అనునది సత్యమైనచో మరి ఉహద్ యుద్ధంలో హుజూర్ (స)పై ఈ విధముగా రాళ్ళను విసిరివేయుటకు అవిశ్వాసులకు ఎందుకు అవకాశాన్ని కల్పించాడు? అని " ప్రశ్నించవచ్చును. అలా ప్రశ్నించినచో ఈ ప్రశ్న సరైనది కాదు. ఎందుకనగా ఇది అల్లాహ్ తాలా యొక్క వ్యూహం, ఎత్తుగడ. ఒక రహస్యం. కొన్ని సందర్భాలలో అతడు చిన్న చిన్న విషయాలకే పట్టుబిగిస్తాడు. మరి కొన్ని సందర్భాలలో ఎత్తుగడ కోసం అవకాశాన్ని కల్పిస్తుంటాడు. త ద్వారా మానవుడు నిస్సహాయతను, నిరాధారతను వ్యక్తపరుస్తాడు. " **(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 21, పేజి 227-229, జుమా ప్రసంగం 5 జులై 1940)**

మొత్తానికి ఈ ఘటన కొనసాగుతున్నది. అమరుడైనారు అనే తప్పుడు ప్రచారం తరువాత అనుచరులకు ఒక్కసారిగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కనిపించారు.

ఈ విషయంను గూర్చిన వివరణలో ఇలా లిఖించబడింది. హ్రజత్ అబూ ఉబైదహ్ రజి ఆ సమయంలో అందరి కంటే ముందుగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గుర్తుపట్టారు, హుజూర్ (స) ప్రాణాలతో సురక్షితముగా ఉన్నారని పిలుపునిచ్చారు.

హ్రజత్ అబూఉబైదహ్ రజి ఇలా తెలిపారు. నేను ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హుజూర్ (స) కళ్ళను చూసి గుర్తుపట్టాను. ఆ కళ్ళు తలకు ధరించిన కవచంలో నుండి ఎంతో తేజస్సును వెదజల్లుతున్నట్లుగా కనిపించసాగాయి.

తలకు ధరించే కవచాన్ని అరబి భాషలో ఖౌద్ అంటారు. దీనిని యుద్ధ సమయంలో సైనికులు తల మరియు ముఖమును రక్షించుకోవడం కోసం ధరిస్తుంటారు. మొత్తానికి ఇలా అన్నారు. నాకు ఆ కన్నులలో నుండి మెరుపులు మరియు తేజస్సు కనిపించసాగింది. కావున ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలతో ఉన్నారని నేను అర్థం చేసుకున్నాను. ఏది ఏమైనప్పటికి నేను హుజూర్ (స) ను గుర్తుపట్టిన వెంటనే నా బలాన్ని మొత్తం కూడగట్టుకొని " ఓ ముసల్మానులారా! మీకు శుభవార్త! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలతో ఉన్నారు" అని బిగ్గరగా అరిచాను. ఆ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నా వైపు చూస్తూ మౌనంగా ఉండమని నాకు సూచించారు.

(సీరతుల్ హలబియా, సంపుటి 2, పేజి 320, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్) ( సీరతుల్ హలబియ (అనువాదం) సంపుటి 2, పేసి 179, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి)

మరొక కథనములో ఈ విధముగా గలదు. అందరి కంటే ముందుగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గుర్తించిన అనుచరుడు మరొకరు ఉన్నారు. ఈ విషయాన్ని ఒక రచయిత ఇలా పేర్కొన్నాడు. గుంతలో పడిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శరీరం మొత్తం రక్తంతో తడిసిపోయింది. హుజూర్ (స) ఆ గుంతలో నుండి బయటికి వచ్చారు. అప్పుడు హ్రజత్ కాఅబ్ బిన్ మాలిక్ రజి తల కవచం మధ్యలో నుండి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కన్నులను చూసి వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

అని గుర్తించారు. ఆపై సంతోషంతో ఎంతో బిగ్గరగా ఇలా పిలుపునిచ్చారు. యా మఅషరల్ ముస్లిమీన్! అబ్షిరూ హాజా రసూలుల్లాహి. ఓ ముస్లిం సోదరులారా! మీకు ఒక శుభవార్త! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలతో ఉన్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ అనుచరుడిని మౌనంగా ఉండమని సూచించారు. కాని ముసల్మానులకు ఈ విషయం తెలియడంతో అందరు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు ప్రక్కలకు చేరుకున్నారు.

వారిలో హ్రజత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి, హ్రజత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి, హ్రజత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి, హ్రజత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి, హ్రజత్ జుబైర్ బిన్ అవామ్ రజి, హ్రజత్ హారిఇస్ బిన్ సిమా రజిలతో పాటు మరికొందరు అనుచరులు కూడ ఉన్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఈ అనుచరులతో కలిసి ఉహద్ పర్వతపు ఒక శిఖర ప్రాంతానికి చేరుకుకొని సేదతీరుతున్నారు. ఈ క్రమంలో మార్గ మధ్యలో శత్రువులు ఎంత భీకరమైన దాడులు చేసిన కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు పూర్తి విరోచితముగా ప్రతిదాడులు చేశారు. **(దాయిరే మాఅరిఫత్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 6, పుట 537, మక్తబ దారుల్ మాఅరుఫ్ లాహోర్)**

కొంత మంది రచయితలు మాత్రం ఈ విధముగా వ్రాసారు. యుద్ధంలో విజయస్థితి తలక్రిందులైనందున పరిస్థితులు భయంకరముగా, బాధకరముగా మారిపోయాయి.

ఒక్కసారిగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ సఅద్ బిన్ ముఆజ్ రజి మరియు హ్రజత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజిల మధ్యలో నుండి బయటికి వచ్చారు. మేము హుజూర్ (స) నడుస్తున్న విధానంను చూసి హుజూర్ (స)ను గుర్తించాము. ఆ సమయంలో మా ఆనందానికి హద్దులు లేవు. ఆ సమయంలో మాకు ఎలాంటి అపజయం కలుగలేదు, మాకు ఎలాంటి నష్టం వాటిల్లలేదు అని అనిపించింది. ఎప్పుడైతే ముసల్మానులందరు హుజూర్ (స)ను చూశారో అప్పుడే అందరు ఒక్కసారిగా హుజూర్ (స) చుట్టు ప్రక్కలకు చేరుకున్నారు. హుజూర్ (స) ఆ అనుచరులందరిని తీసుకొని ఒక శిఖరము అంచునకు చేరుకున్నారు. ఆ సమయంలో హుజూర్ (స)తో పాటు హ్రజత్ అబూబకర్ రజి, హ్రజత్ ఉమర్ రజి, హ్రజత్ అలీ రజి, హ్రజత్ జుబైర్ రజి, హ్రజత్ హారిస్ బిన్ సమా రజిలు ఉన్నారు. **(సీరతుల్ హలబియా, సంపుటి 2, పేజి 320, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

హ్రజత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ తాలా అన్హు ఇలా తెలిపారు: ఇలాంటి దాడి జరుగుతుందని ముసల్మానులు ఏ మాత్రం ఊహించలేదు. అందుకే వారికి ఒక్కసారిగా భయాందోళనలు కలిగాయి. పైగా సైన్యం మొత్తం చెల్లాచెదురైనందున వారు శత్రువులను ఎదుర్కొనలేక పోయారు. మైదానాన్ని అవిశ్వాసులు ఆధీనపర్చుకున్నారు. అనుచ రులలలో అధికులు దిక్కుతోచని స్థితిలో, ఆందోళనతో మదీనా వైపు పరుగెత్తిపోయారు. ఆ క్రమంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపంలో కేవలం 12 మంది అనుచరులు మాత్రమే ఉన్నారు. మరొక సందర్భములో 12 మంది కాకుండా కేవలం 3గురు అనుచరులు మాత్రమే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద మిగిలిపోయారు. మరోవైపు అవిశ్వాసులు ప్రత్యేకించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై బాణాలను వేయడం ప్రారంభించారు. ఇంతటి క్లిష్టపరిస్థితులలో కూడ హుజూర్ (స) శత్రువులతో పోరాడుతూనే ఉన్నారు. తాము నిలిచున్న చోటు నుండి ఒక్క అడుగు కూడ కదలేదు.

చివరికి శత్రువులు ఒక్కసారిగా మూకుమ్మడిగా నెట్టుకుంటూ వచ్చారు. ఫలితముగా ఆ కొంత మంది అనుచరులు కూడ వారి తాకిడికి కొట్టుకపోయారు. మరోవైపు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గాయపడి ఒక గుంతలో పడిపోయారు. ఆ సమయంలో హుజూర్ (స)ను కాపాడుటకు ఉన్నటు వంటి కొంత అనుచరులు అమరులై ఆ గుంతలోనే హుజూర్ (స)పై పడిపోయారు. అలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొంత సమయం వరకు అనుచరులకు

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
Rajahmundry
Kadiyapu lanka, E.G.dist.
Andhra Pradesh 533126.
#email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

కనిపించకుండా పోయారు. ఇంతలోనే సైన్యంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు ఒక పుకారును పుట్టించారు. ఈ పుకారు (తప్పుడు వార్త) వలన అనుచరులు ఇంకా ఆందోళనకు గురైపోయారు. వారిలో ఉన్నటు వంటి కొద్దిపాటి ధైర్యం, స్థైర్యం కూడ మాయమైపోయింది. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి అనుచరులు అక్కడ పడి ఉన్నటు వంటి మృతదేహాలను ప్రక్కకు తీసి ఆ గుంతలో నుండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను బయటికి తీశారు. ఆపై హుజూర్ (స)ను కాపాడడం కోసం హుజూర్ (స) చుట్టు ప్రక్కల నిలబడిపోయారు. "**(తఫ్సీరే కబీర్, సంపుటి 9, పేజి 77)**

ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్యారాధుల ముట్టడి నుండి బయటికి వచ్చి తమ అనుచరులతో కలిసి శిఖరపు అంచునకు వెళ్ళుచుండగా ఉస్మాన్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ ముఘైర ఒక నల్లటి మరియు తెల్లటి గుర్రపు స్వారి చేస్తూ ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు బయలుదేరినాడు. అతడు తల నుండి కాళ్ళ వరకు కవచాన్ని ధరించాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్ళుచున్న పర్వతపు శిఖరము వైపు అతడు కూడ అనుసరిస్తున్నాడు. పైగా అతడు నేను అయినా ఈ రోజు ప్రాణాలతో ఉంటాను, లేదా ముహమ్మద్ (స) అయినా ప్రాణాలతో ఉంటారు అని అరుస్తున్నాడు. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని అరుపులను విని అక్కడే నిలబడ్డారు. ఆ సమయంలో ఉస్మాన్ స్వారి చేస్తున్న గుర్రపు అక్కడ ఉన్నటు వంటి ఒక గుంతలో పడిపోయింది. (ఆ ప్రాంతంలో గుంతలను త్రవ్వినారు) ఫలితముగా అతడు ఆ గుంతలో పడిపోయాడు. ఆ సమయాన్ని అదృష్టముగా భావించి హజ్రత్ హారిస్ రజి అతనిపై దాడి చేశాడు. ఇరువురు కొంత సమయం వరకు ఖడ్గాలతో పోరాడుకున్నారు. ఒక్కసారి హజ్రత్ హారిస్ బిన్ సిమ్మా రజి అతడి కాళ్ళపై ఖడ్గంతో దాడి చేశారు. ఉస్మాన్ ఆ దాడి వలన ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే హజ్రత్ హారిస్ రజి అతడిని తుదముట్టించాడు. అతడి శరీరంపై ఉన్నటు వంటి కవచాన్ని మరియు అతడి తలపై ఉన్నటు వంటి కవచాన్ని రెండింటిని తీసివేశారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతడిని చూసి ఇలా అన్నారు. అల్లాహ్‌కు కృతజ్ఞతలు! అతడే అతనిని నాశనం చేశాడు. అదే సమయంలో ఉబైదుల్లాహ్ బిన్ జాబిర్ ఆమిరి హజ్రత్ హారిస్ రజిపై దాడి చేశాడు. వారి రజి పాదాలపై దాడి చేసి వారిని గాయపరిచాడు. హజ్రత్ హారిస్ రజి మిత్రులు వారిని ఎత్తుకొని తీసుకవెళ్ళారు. వెంటనే హజ్రత్ అబూ దుజానా రజి ఉబైదుల్లాహ్‌పై దాడి చేసి అతనిని మట్టుబెట్టారు. అతడిని తన ఖడ్గంతో హతమార్చి తిరిగి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకున్నారు. **(సీరతుల్ హలబియా, సంపుటి 2, పేజి 321, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

మక్కాకు చెందిన ఒక నాయకుడు ఉబై బిన్ ఖలఫ్ ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేయు ఘటన ఒకటి గలదు.

ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిఖరము వైపు వెళ్ళుచుండగా ఉబై బిన్ ఖలఫ్ అటువైపు వెళ్ళాడు. ఉబైబిన్ ఖలఫ్ బదర్ యుద్ధంలో ఖైదిగా పట్టుబడ్డాడు. ఆ తరువాత పరిహారంను చెల్లించి విడుదలైనాడు. అతడు ఇలా అన్నాడు. నా వద్ద ఊద్ అనే ఒక గుర్రం ఉన్నది. నేను దానికి ప్రతి రోజు ఒక ఫర్ఖ్ అనగా 7 కిలోల 500 గ్రాముల మొక్క జొన్నలను దానాగా వేస్తాను. చాలా బలవంతమైనది, ఆరోగ్యముగా ఉన్నది. నేను దానిపై స్వారి చేస్తూ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హతమార్చుతాను. హుజూర్ (స) కు ఈ విషయం తెలియగానే హుజూర్ (స) ఇలా అన్నారు: కాదు! నేనే అతడిని హతమార్చుతాను. మరొక కథనములో ఈ విధముగా గలదు. అతడు ఈ మాటను హిజ్రత్ కంటే పూర్వపు పవిత్రమైన మక్కాలో హుజూర్ (స)తో అన్నట్లుగా గలదు. మొత్తానికి అతడు ఉహద్ యుద్ధం జరుగుతున్నప్పుడు హుజూర్ అక్రం సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో ఇలా అన్నారు. బహుశా ఉబైబిన్ ఖలఫ్ నా వెనుక నుండి నాపై దాడి చేయవచ్చును. ఒకవేళ మీరు అతడిని చూసినచో నాకు తెలియ జేయండి. అతడు కవచాన్ని ధరించి గుర్రాన్ని పరుగెత్తించు కుంటూ వస్తున్నాడు. హుజూర్ అక్రం సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా అతడిని చూశారు. అతడు ఇలా అన్నాడు. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఎక్కడ ఉన్నాడు?. ఒకవేళ వారు ప్రాణాలతో బయటపడినచో నేను ప్రాణాలతో ఉండను. ఆ సమయంలో హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి అతనికి ఎదురుగా వచ్చారు. వారు రజి హుజూర్ (స) వైపు నుండి పోరాడుచున్నారు. ముస్అబ్ బిన్ ఉమైర్ రజి ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు నుండి అతడితో పోరాడుచున్నారు. అనుచరులు ఇలా విన్నవించు కున్నారు. ఓ రసూలుల్లాహ్ (స)! ఉబై మీ వైపు వస్తున్నాడు. ఒకవేళ మీరు అనుమతించి నచో మాలో ఒకరు అతనిని మట్టి కరిపించెదరు. మరొక కథనములో ఈ విధముగా గలదు. అనుచరులు అతనికి ఎదురుగా వచ్చారు. హుజూర్ (స) వారితో అతనిని వదిలి పెట్టండి! అతడు వచ్చే దారి నుండి ప్రక్కకు జరగండి అని అన్నారు. అతడు హుజూర్ (స) కు అత్యంత సమీపంనకు వచ్చినప్పుడు హుజూర్ (స) ఇలా అన్నారు. ఓ అసత్యుడా! తప్పించుకొని ఎక్కడికి పారిపోతావు?. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హారిస్ బిన్ సిమ్మా రజి నుండి భర్చి తీసుకున్నారు. మరొక కథనము మేరకు హజ్రత్ జుబైర్ రజి నుండి భర్చి తీసుకున్నారు. హుజూర్ (స) ధాలును తీసుకున్నారు. అనుచరులు రజి హుజూర్ (స) నుండి ఒంటె నడుము నుండి ఈగలు దూరం అయినట్లుగా ఒక్కసారిగా ప్రక్కకు జరిగారు. హుజూర్ (స) ఒక్కసారిగా ఉబై ముందుకు వచ్చి అతడి మెడపై భర్చితో దాడి చేశారు. తల కవచం మరియు శరీర కవచం మధ్యలో కనిపిస్తున్న మెడ భాగంలో భర్చితో దాడి చేశారు. ఫలితముగా అతడు గుర్రముపై నుండి దొర్లుతూ క్రిందపడిపోయాడు. అతడు ఎద్దువలే అరిచాడు. అతడి మెడ కోసుకపోయింది. అతడి రక్తం నిలిచి పోయింది. బహుశా అతని ప్రక్కటెముకలలో కొన్ని ఎముకలు విరిగిపోయి ఉండవచ్చును. అతడు తమ జాతి ప్రజల వద్దకు పరుగెత్తుకుంటూ వెళ్ళి, వారితో దేవుని ప్రమాణం! నన్ను ముహమ్మద్ అరబి (సల్లల్లాహు అలైహి వసల్లం) చంపివేశాడు అని చెప్పాడు. అందుకు అతని జాతి ప్రజలు నీ గుండె అదిరిపోయింది. దేవుని ప్రమాణం! నీకు ఏమి కాలేదు. ఇది చిన్నపాటి గాయం. ఒకవేళ ఇలాంటి గాయం ఎవరి కన్నుపై అయినా కూడ అతనికి ఏమి కాదు. అందుకు అతడు మరల ఇలా అన్నాడు. లాత్ మరియు ఉజ్జా విగ్రహాల ప్రమాణం! నాకు అయినటు వంటి గాయం ఒకవేళ జుల్ మజాజ్ లేదా రబీఅ లేదా ముజర్ తెగల వారికి అయినచో ఆయా తెగల వారందరు చనిపోయేవారు. అతడు నాతో మక్కాలో ఇలా అన్నాడు. అనగా ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం" నేను నిన్ను చంపుతాను " అని నాతో అన్నాడు.

దేవుని ప్రమాణం! ఒకవేళ అతడు అనగా ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నాపై ఉమ్మివేసినా కూడ నేను చనిపోయేవాడిని. యుద్ధం తరువాత అన్యారాధులు మక్కాకు తిరిగి వెళ్ళుచుండగా ఇతడు సరిఫ్ అనే ప్రాంతంలో మరణించాడు.సరిఫ్ ఒక పెద్ద లోతట్టు ప్రాంతం. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని నవ్వారియ్యా అని పిలుస్తారు. హజ్జతుల్ విదాలో పాల్గొనడానికి హుజూర్ (స) మదీనా నుండి వెళ్ళుచున్నప్పుడు ఈ ప్రాంతంలో 7వ బస చేశారు. ఈ ప్రాంతం తనీమ్ కు సమీపంలో మరియు మక్కా నుండి 9 లేదా 10 మైళ్ళ దూరంలో ఉన్నది.

**(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 208, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)(సీరత్ ఇన్‌సైక్లోపీడియా, సంపుటి 6, పేజి 274, దారుస్సలామ్) ((ఫ్రాంగ్ సీరత్ పేజి 147, ప్రచురణ జవార్ అకాడమి, కరాచి)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా పేర్కొన్నారు: " ఖురైషులు కొంచం వెనుకకు జరుగగానే, మైదానంలో ఉన్నటు వంటి ముసల్మానులు ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గుర్తించి, వెంటనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపంకు చేరుకున్నారు. అప్పుడు హుజూర్ (స) తమ అనుచరుల బృందంతో నెమ్మది నెమ్మదిగా ఉహద్ పర్వతపు శిఖరముపైకి చేరుకొని ఒక సురక్షితమైన కొండచర్యలో విశ్రాంతి తీసుకోసాగారు. ఈ క్రమంలో మక్కాకు చెందిన ఒక నాయకుడు ఉబైబిన్ ఖలఫ్ దృష్టి హుజూర్ (స)పై పడింది. అతడు ద్వేషము మరియు ఈర్ష్యతో నిండి ఉండడం వలన గ్రుడ్డిగా " లా నజవ్‌తు ఇన్ నజా "

| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: "**ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.**" (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)***

| **అహ్‌దీస్ బోధనలు** | "**ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చొవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబీహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)***

అనగా ఒకవేళ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రాణాలతో బయట పడినచో ఒక నేను ప్రాణాలతో మిగలను ” అని అరుస్తూ హుజూర్ (స) వైపు పరుగెత్త సాగాడు. అనుచరులు అతనిని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఇలా అన్నారు. అతనిని విడిచిపెట్టండి, నా వద్దకు రానివ్వండి. అతడు దాడి చేయు దురుద్దేశంతో హుజూర్ (స) సమీపంలోకి రాగానే హుజూర్ (స) ఒక భర్ఛీని తీసుకొని అతనిపై దాడి చేశారు. ఫలితముగా అతడు కళ్ళు తిరిగి నెలపై పడి పొర్లిపోయాడు. ఆపై అరుస్తూ లేచి పరుగెత్తసాగాడు. నిజానికి అతనికి లోతైన గాయం తగలనప్పటికి అతడు మక్కాకు చేరుకోవడానికి ముందే మరణించాడు.” **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి పేజి 497)**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో కలిసి పర్వత కనుమకు చేరుకున్నారు. ఈ విషయాన్ని గూర్చి ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా పేర్కొన్నారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు అనే పుకారులు మరియు కొంత మంది అనుచరులు చెల్లాచెదురైన తరువాత అందరి కంటే ముందుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను హజ్రత్ కఅబ్ బిన్ మాలిక్ రజి చూశారు. వారే స్వయముగా ఇలా తెలిపారు. నేను తల కవచంలోనుండి తళతళ మెరుస్తున్న హుజూర్ (స) గారి కన్నుల తేజస్సును చూసి బిగ్గరగా ఓ ముసల్మానులారా! మీకు ఒక శుభవార్త!. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలతో ఉన్నారు అని అరిచాను. ఈ అరుపును విన్న తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను మౌనంగా ఉండమని తమ చేతితో సైగ చేశారు.

ముసల్మానులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను గుర్తించినప్పుడు ముసల్మానులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు ఆ కనుమ వైపు బయలుదేరినారు. ఆ సమయంలో హుజూర్ (స) తో పాటు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి మరియు హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి, హారిస్ బిన్ సిమాఅ రజి మొ॥ వారు ఉన్నారు. **(తారీఖే తిబ్రి, సంపుటి 2, పేజి 67, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

మరోవైపు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల బృందంతో ఆ కనుమలో విశ్రాంతి తీసుకొనుచుండగా ఊహించని విధముగా ఖురైష్‌ల ఒక బృందం ఆ కనుమ సమీపంనకు చేరుకున్నది. ఆ బృందం ఖాలిద్ బిన్ వలీద్ కూడ ఉన్నాడు. శత్రువులు పైకి చేరుకోవడాన్ని చూసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా దుఆ చేశారు. **అల్లాహుమ్మాఇన్నహు లా యన్‌బఘీ లహుం అన్ యఅలూనా అల్లాహుమ్మ లా ఖువ్వతలనా ఇల్లా బిక** అనగా ఓ అల్లాహ్! వారికి మాపై ఆధిక్యతను కల్పించకు, ఓ అల్లాహ్! మాకు శక్తి సామర్థ్యములు లేవు, కేవలం నీ ఆధారముగానే మేము ఉన్నాము.

అదే సమయంలో హజ్రత్ ఉమర్ ఫారూఖ్ రజి ముహాజిర్ల ఒక బృంధాన్ని తీసుకొని వారిని అడ్డగించారు. ఆపై వారిని క్రిందికి తోసివేశారు, ఫలితముగా వారు తప్పని పరిస్థితిలో పర్వతపు క్రిందికి చేరుకోవలసి వచ్చింది. **(సీరతుల్ హలబియా, సంపుటి 2, పేజి 323, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (సబీలుల్ హుదా సంపుటి 4, పేజి 210, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఇలా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అట్టి పర్వతపు కనుమలోకి చేరుకున్నప్పుడు ఖాలిద్ బిన్ వలీద్ నాయకత్వంలోని ఒక బృందం ఆ పర్వతంపైకి చేరుకోని ముసల్మానులపై దాడి చేయాలని ప్రయత్నించింది. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాల మేరకు హజ్రత్ ఉమర్ రజి కొంత ముహాజిర్లతో కలిసి శత్రువు బృందాన్ని ఎదుర్కొన్నారు. వారిని ఓడించారు. ” **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ ఎం.ఏ రజిపేజి 497)**

ఈ యుద్ధంను గూర్చి మరొక చారిత్రక గ్రంథములో ఈ విధముగా గలదు. హజ్రత్ జుబైర్ రజి ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధం రోజున రెండు కవచాలను ధరించారు.

హుజూర్ (స) ఆ పర్వతపు శిఖరాన్ని అధిరోహించాలని నిశ్చయించు కున్నారు, కాని కవచాలు బరువుగా ఉండడం వలన మరియు తల మరియు ముఖముపై గాయాలు కావడం వలన రక్తం కారసాగింది. ఫలితముగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బలహీనపడిపోయారు. అందువలన పర్వతపు శిఖరాన్ని అధిరోహించలేక పోయారు. అప్పుడు హజ్రత్ తల్హా రజి క్రింద కూర్చోని ఉండగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై తమ పాదాలను పెట్టి కనుమలోకి ప్రవేశించారు. హజ్రత్ జుబైర్ రజి ఇలా తెలిపారు. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం “తల్హా స్వర్గపు అర్హతను పొందాడు” అని తెల్పుచుండగా నేను విన్నాను. **(ఉసదుల్ ఘాబా, భాగం 3, పేజి 85, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ )**

మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పర్వతము యొక్క కనుమకు చేరుకోవాలని నిశ్చయించుకున్నారు. కాని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పైకి నడుస్తుండగా తలకు తగిలిన గాయం వలన తల నుండి రక్తం కారసాగింది. ఫలితముగా హుజూర్ (స) బలహీనులైపోయారు. శక్తిని కూడగట్టుకోలేక పోయారు. అందుకు తోడుగా హుజూర్ (స) శరీరంపై కవచాలు బరువుగా ఉన్నాయి. ఈ స్థితిని చూసిన తరువాత హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి వెంటనే హుజూర్ (స) ముందు కూర్చున్నారు. ఆపై హుజూర్ (స) తమ భుజాలపై కూర్చోబెట్టుకొని పర్వతపు కనుమ వద్దకు తీసుకవెళ్ళారు. ఆ సమయంలో హుజూర్ (స) ఇలా అన్నారు. తల్హా చేసిన ఈ పని వలన అతనికి స్వర్గం నిశ్చయమైనది. **(సీరతుల్ హలబియ, సంపుటి 2, చివరి సగ భాగం, పేజి 181, అనువాదం దారుల్ ఇషాఅత్ కరాచి)**

ఇప్పటికే చెప్పినట్లుగా, ఈ యుద్ధంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి దంతము విరిగిపోయింది. ఈ మొత్తం సంఘటనను ప్రస్తావిస్తూ, హజ్రత్ అబూ బకర్ రజి ఉల్లేఖనమును హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ రజి ఉహద్ రోజును గూర్చి ఇలా చెప్పేవారు: “ఆ రోజు మొత్తం తల్హాకు చెందినది”. మరల వారు వివరాలను ఈ క్రింది విధంగా పేర్కొన్నారు: “ పవిత్ర ప్రవక్త వద్దకు ఉహద్ రోజున తిరిగి వచ్చిన వారిలో నేను కూడ ఉన్నాను. నేను తిరిగి వచ్చినప్పుడు చూసిన దృశ్యమేమనగా, ఒక వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు హుజూర్ (స)ను రక్షిస్తూ పోరాడుతున్నాడు. కథకుడు ఇలా తెలిపాడు. బహుశా ఈ విషయాన్ని వారే తెల్పిఉండవచ్చును అనగా హజ్రత్ అబూబకర్ రజి. వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడుతున్నారు. అప్పుడు నేను మనస్సులో ఈ విధముగా అనుకున్నాను. బహుశా ఈ వ్యక్తి తల్హా అయినచో బాగుండును. నా మనస్సులో ఉన్నటు కోరిక నా మనస్సులోనే ఉన్నది. ఆ తరువాత నేను మరల మనస్సులో ఒకవేళ మా తెగకు చెందిన వారైనచో ఈ విషయం నాకు ఇంకా ఆనందాన్ని కల్గించును అని అనుకున్నాను. హజ్రత్ అబూబకర్ రజి ఆ సమయంలో ఈ విధముగా ఆలోచించసాగారు. మరల ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు నా మధ్యలో ఒక వ్యక్తి ఉన్నాడు. అతనిని నేను గుర్తించలేక పోయాను. వాస్తవానికి నేను అతని కంటే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చాలా దగ్గరగా ఉన్నాను. ఆ వ్యక్తి నడుస్తున్నంత వేగంగా నేను నడవలేక పోతున్నాను. నేను అతనిని చూడగా అతడు అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి గారు. అనగా ఇద్దరు వ్యక్తులు. హజ్రత్ తల్హా రజి అక్కడే ఉన్నారు. అదే విధముగా హజ్రత్ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి కూడ అక్కడే ఉన్నారు. ఆ తరువాత నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపంనకు చేరుకున్నాను. అప్పటికే హుజూర్ (స) గారి క్రింది నాలుగవ దంతము అనగా ముందు ఉన్నటు వంటి రెండు దంతాలు మరియు చురుకుగా ఉండే దంతాల మధ్యలో ఉన్న దంతము ఒక్కటి విరిగిపోయింది. మరియు ముఖము కూడ

| **వర్తమాన ఖలీఫా వాఖ్యములు** | “అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. ” (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

గాయపడింది. అంతేగాకా హుజూర్ (స) చెంపకు తల కవచానికి చెందిన రెండు మేకులు గ్రుచ్చుకున్నాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. మీరు వెళ్ళి మీ మిత్రుడికి సహాయంను అందించండి. అనగా హుజూర్ (స) తల్హా రజిను ఉద్దేశించి అన్నారు. అప్పటి వరకు తల్హా రజి యొక్క రక్తం చాలా వరకు కారిపోయింది. హజ్రత్ తల్హా రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడుతూ చాలా అధికముగా గాయపడ్డారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను కాపాడుటకు ప్రయత్నించండి అని ఆదేశించుటకు బదులు వెళ్ళి తల్హాకు సహాయంను అందించండి అని ఆదేశించారు. మేము వారిని అక్కడే వదిలి పెట్టి మరల హుజూర్ (స) వద్దకు చేరుకున్నాము. అనగా మేము హజ్రత్ తల్హా వైపు ఎక్కువ శ్రద్ధను చూపలేదు. మా శ్రద్ధ మొత్తం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు ఉన్నది. ఏవిధముగానైన తల కవచం యొక్క మేకులను హుజూర్ (స) చెంప నుండి తీయాలని ప్రయత్నిస్తున్నాము. అప్పుడు హజ్రత్ ఉబైదహ్ రజి ఇలా అన్నారు. నేను నా ప్రమాణ పూర్తిగా చెబుతున్నాను. ఆ పనిని మీరు నా కోసం వదిలి వేయండి. అందువలన నేను ఆ పనిని వారికే అప్పగించాను. హజ్రత్ ఉబైదుల్లాహ్ రజి నేనే ఆ మేకులను తీస్తాను అని అభ్యర్థించుకున్నారు. కావున నేను వెనకకు తగ్గాను. హజ్రత్ ఉబైదహ్ రజి ఆ మేకులను చేతితో తీయడానికి ఇష్టపడలేదు. ఎందుకనగా అలా చేసినచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎక్కువ బాధ కలిగేది. అందుకే వారు ఆ మేకులను తమ నోటితో బయటికి తీయుటకు ప్రయత్నించారు. ఈ క్రమంలో వారు ఒక మేకును తీశారు. ఈ ప్రయత్నంలో ఆ మేకుతో పాటు వారి ముందు ఉన్న దంతము ఒకటి విరిగిపోయింది. ఆ తరువాత రెండవ మేకును తీయుటకు ప్రయత్నించారు. మొదట తీసినట్లుగానే తీయుటకు ప్రయత్నించారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి ఇలా ఆలోచించారు. నేను కూడ ఆ విధముగానే రెండవ మేకును తీసినచో బాగుంటుంది. అంతలోనే హజ్రత్ ఉబైదహ్ రజి ఇలా అన్నారు. నేను నా ప్రమాణ పూర్తిగా తెల్పుచున్నాను. మీరు ఆ పనిని నా కోసం వదిలి వేయండి. వారు హజ్రత్ అబూబకర్ రజి తో అన్నారు. అందుకు నేను మరల వెనకకు తగ్గాను. మరల వారు ముందు తీసినట్లుగానే తీశారు. అబూ ఉబైదహ్ రజి గారి ముందు దంతము కూడ ఈ సారి విరిగి మేకుతో పాటు వచ్చింది. హజ్రత్ అబూబకర్ రజి ఇలా అనేవారు. అబూ ఉబైదహ్ రజి ముందు వరసలోని విరిగిన దంతాల వారిలో అందరి కంటే ఎక్కువ అందముగా కనిపించేవారు.

మరల మేము రూసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చికిత్స చేసి అక్కడి నుండి తల్హా రజి వద్దకు వచ్చాము. అప్పటికి వారు ఒక గుంతలో పడి ఉన్నారు. వారి శరీరంను చూడగా భర్చి మరియు ఖడ్గము మరియు బాణాలకు చెందిన గాయాలు సుమారుగా 70 వరకు ఉండవచ్చును. వారి ఒక వ్రేలు కూడ తెగిపడి ఉన్నది. మేము వారికి కూడ చికిత్స చేశాము. **(సబీలుల్ హుదా, సంపుటి 4, పేజి 199-200, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (లుఘతుల్ హదీస్ రబాయి పద అర్థం)**

హజ్రత్ అబూ ఉబైదహ్ రజితో పాటు , హజ్రత్ ఉక్బా బిన్ వహబ్ మరియు హజ్రత్ అబూ బకర్ రజిలు కూడ ఆ మేకులను బయటకు తీసినట్లు కథనాలు ఉన్నాయి. **(షార్ అల్-జుర్కానీ 'అలా అల్-మవాహిబ్ అల్-లదునియాహ్, వాల్యూం. 2 బీరూట్, లెబనాన్: దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, 1996 పేజి 425)**

మొత్తానికి, మొదటి కథనమే ప్రామాణికమైనది.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఆశీర్వాదం పొందిన చెంప నుండి రెండు మేకులను తొలగించబడినప్పుడు, నీటి చెలిమ నుండి నీరు పొంగి ప్రవహించినట్లుగా రక్తం ప్రవహించడం ప్రారంభించిందని అబూ సయీద్ ఖుద్రీ రజి వివరించాడు. మాలిక్ బిన్ సినాన్ రజి తన నోటిని ఉపయోగించి రక్తాన్ని పీల్చడం ప్రారంభించాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతనితో ఇలా అన్నారు: "మీరు రక్తం తాగుతున్నారా?" అందుకు వారు రజి అవును అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ప్రవక్త (స) ఇలా అన్నారు: "నా రక్తాన్ని తాకిన వ్యక్తికి అగ్ని నిషేధించబడింది." **(సబీలుల్ హుదా వ ర్రిషాద్, సంపుటి 4, పేజి 200, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

ఇది సుబుల్ అల్-హుదా వా అల్-రషద్ యొక్క కథనం, అయితే ఈ కథనంసందేహాస్పదంగా ఉన్నట్లు అనిపిస్తుంది. అవి ఎంత ప్రామాణికమో అల్లాహ్‌కు మాత్రమే తెలుసు ఎందుకంటే ఇలా రక్త ప్రసరణను ఆపడానికి ప్రయత్నిస్తే, ప్రవాహాన్ని ఆపే బదులు, అది ప్రవాహాన్ని పెంచుతుంది మరియు అతను బలహీనమైన స్థితిలో మిగిలిపోతాడు. ఏది ఏమైనప్పటికీ, ఈ కథనం నుండి మరింత ముందుకు వెళితే, తరువాతి కథనాల్లో దీనికి సమాధానం దొరుకుతుంది. అందువల్ల, ఈ కథనం ప్రామాణికం కాదని నేను భావిస్తున్నాను.

హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కు ఉహద్‌యుద్ధంలో జరిగిన గాయాన్ని గూర్చి బుఖారిలో ఒక కథనము గలదు. హజ్రత్ సహల్ బిన్ సఅద్ రజిను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి గాయాన్ని గూర్చి అడిగినప్పుడు వారు ఇలా అన్నారు. నన్ను అడుగుచున్నచో దేవుని ప్రమాణం! ఆ విషయం గురించి నాకు బాగా తెలుసు. ఆ ఘటన మొత్తం నా కన్నుల ముందే జరిగింది. అనగా ఆ దృశ్యం ఎవరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గాయాన్ని కడిగారు, ఎవరు నీటిని పోశారు, ఏ విధమైన చికిత్స చేశారు. హజ్రత్ సొహల్ రజి ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తే హజ్రత్ ఫాతిమా రజి గాయాన్ని కడిగారు. హజ్రత్ అలీ రజి ఢాలు సహాయంతో నీటికి తీసుకవచ్చారు. నీటితో కడగడం వలన ఇంకా రక్తం అధికంగా రావడాన్ని గమనించిన హజ్రత్ ఫాతిమా రజి నే చస్తాకు చెందిన ఒక ముక్కను తీసి కాల్చి ఆ గాయాన్ని అతికించారు. ఫలితముగా రక్తం ఆగిపోయింది. ఆ రోజు హుజూర్ (స) గారి ముందు వరసకు చెందిన ఒక దంతము కూడ విరిగిపోయింది. హుజూర్ (స) గారి ముఖము గాయపడింది. హుజూర్ (స) గారి తల కవచం హుజూర్ (స)గారి తలపైనే విరిగిపోయింది. **(సహీహ్ అల్-బుఖారీ, కితాబ్ అల్-మఘాజీ, బాబ్ మా అసబా ఎన్-నబియ్యాస్ మిన్ అల్-జ్రా యవ్మా ఉహుద్, హదీస్ 4075)**

రక్తస్రావం ఆపడం మరియు గాయాన్ని కడగడం గురించి ఇక్కడ ప్రస్తావించబడింది, రక్తం పీల్చడం గురించి ఏమీ లేదు. సహీహ్ అల్-బుఖారీ నుండి ఈ కథనం సరైనది.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పర్వత మార్గం అంచుకు చేరుకున్నప్పుడు, అలీ బిన్ అబీ తాలిబ్ రజి తన ఢాలు సహాయంతో మిహర్ నుండి నీటిని నింపి పవిత్ర ప్రవక్త వద్దకు తీసుకువచ్చాడు. మిహర్ అనేది ఉహుద్ వద్ద వర్షపు నీరు పేరుకుపోయే చిన్న మరియు పెద్ద గుంటలకు పెట్టబడిన పేరు. దీనిని మిహర్ యొక్క అర్థంగా నమోదు చేయబడింది. ఇది హజ్రత్ హంజాహ్‌రజి అమరులైన ప్రదేశానికి సమీపంలో ఉంది. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం త్రాగడానికి హజ్రత్ అలీ రజి నీటిని తెచ్చారు. కానీ దాని దుర్వాసన కారణంగా, దైవ ప్రవక్త ఆ నీటిని తాగలేదు, కానీ తమ ముఖమును కడుక్కోవడానికి మరియు తలపై పోసుకోవడానికి ఆ నీటిని ఉపయోగించుకున్నారు. ఆపై ఇలా అన్నారు. తన ప్రవక్త ముఖాన్ని గాయపరిచిన వ్యక్తిపై సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కోపం తీవ్రంగా ఉంటుంది.

ముహమ్మద్ బిన్ మస్లమహ్ రజి మహిళలను నీరు అడగడానికి వెళ్ళాడు, కాని వారి వద్ద నీరు లేదు. పవిత్ర ప్రవక్త (స)కు విపరీతమైన దాహం వేసింది, కాబట్టి ముహమ్మద్ బిన్ మస్లమహ్ రజి ఒక నీటి బుగ్గ వద్దకు వెళ్లి మంచినీళ్లు తెచ్చాడు. పవిత్ర ప్రవక్త ఆ నీరు త్రాగి అతని కోసం ప్రార్థించారు. ఉహుద్ రోజున పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ముఖానికి గాయం అయ్యిందని, ఆశీర్వదించిన పళ్లలో కొన్నింటిని పోగొట్టుకున్నారని, ఆశీర్వదించిన తలపై ఉన్న కవచం విరిగిపోయిందని అల్-తబరానీ సహల్ బిన్ సాద్ కథనాన్ని నమోదు చేశారు. బహుదైవారాధకులు తిరిగి వెళ్ళినప్పుడు, మహిళలు సహచరుల వద్దకు వెళ్లారు మరియు వారిలో ఫాతిమహ్ రజి కూడా ఉన్నారు. ఆమె పవిత్ర ప్రవక్తను కలుసుకున్నప్పుడు, ఆమె హుజూర్ (స) ను ఆలింగనం చేసుకున్నారు. మరియు అలీ రజి తమ ఢాలు ద్వారా నీరు పోయడంతో వారు రజి హుజూర్ (స) గాయాలను కడగడం ప్రారంభించింది. కానీ చాలా రక్తం ప్రవహిస్తోంది, కాబట్టి ఫాతిమహ్ రజి ఒక తాటి ఆకును కాల్చి, దానిని బూడిదగా మార్చింది. ఆపైగాయానికి అంటించింది. రక్తస్రావం ఆగిపోయే వరకు గాయాన్ని కుదించడానికి ఉపయోగించింది. ( సుబుల్ అల్-హుదా వా అల్-రషద్ వాల్యూం. 4 పేజీలు. 209-210, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) ( సీరతుల్ హలబియా సంపుటి 2, పేజి 322. దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (ఫ్రాంగ్ సీరత్, పేజి 290, జవార్ అకాడమి కరాచి)

ప్రవక్త (స) యొక్క శుభప్రదమైన ముఖం నుండి రక్తం కారుతోంది మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా తమ రక్తాన్ని తుడుచుకునేవారు. ఆపై ఇలా అన్నారు. **కైఫా యుఫ్లిహు ఖౌమున్ షజ్జూ నబియ్యహుం వ కసరూ రబా ఇయతహూ వ హువ యద్ఊ హుం ఇల్లాహి** అనగా తమ ప్రవక్తను గాయపర్చిన మరియు వారి నాలుగవ దంతమును విరగగొట్టిన జాతి ఏ విధముగా విజయాన్ని

సాధించగలదు.నిజానికి వారు చేసినదంతా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వైపుకు వారిని ఆహ్వానించడమే?" (సిరత్ ఎన్‌సైక్లోపీడియా, వాల్యూం. 6, పేజి. 251, దార్ అల్-ఇస్లాం)

ఇన్షా అల్లాహ్, తదుపరి జుమాలో ప్రస్తావించుతాను.

పాలస్తీనా ప్రజల కోసం ప్రార్థించాలని నేను నిరంతరం గుర్తు చేస్తున్నాను. ముస్లిం దేశాల స్థితి ఏమిటంటే, పాలస్తీనా ప్రజలకు సహాయం చేయడానికి ఏకం కాకుండా, వారు తమలో తాము పోరాడటం ప్రారంభించారు. పాకిస్థాన్, ఇరాన్ మధ్య వివాదం మొదలైందని, ఇద్దరూ ఒకరిపై ఒకరు బాంబులు వేసుకున్నారని సమాచారం. దీంతో ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతోంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ముస్లిం దేశాలకు మరియు నాయకులకు జ్ఞానం మరియు అవగాహనను ప్రసాదించాలని ప్రార్థించండి. వారి కోసం ప్రార్థించండి, సర్వశక్తిమంతుడైన అల్లా వారికి వారి ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోగల సామర్థ్యాన్ని ప్రసాదించుగాక మరియు వారు ఒక్కటిగా ఉండునట్లు చేయుగాకా!.

జుమా నమాజ్ తర్వాత, నేను రెండు పరోక్ష అంత్యక్రియల ప్రార్థనలను నిర్వహిస్తాను. మొదటిది సయ్యద్ దావూద్ ముజఫర్ షా సాహిబ్ కుమారుడు, సయ్యద్ మౌలూద్ అహ్మద్ సాహిబ్ గారిది అతను ఇటీవల 76 సంవత్సరాల వయస్సులో మరణించాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. వీరు హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ మరియు హజ్రత్ సయ్యిదా ఉమ్మే తాహిర్ సాహిబా రజి యొక్క మనవడు మరియు సాహిబ్జాది అమాతుల్ హకీమ్ సాహిబా మరియు సయ్యద్ దావూద్ ముజఫర్ షా సాహిబ్ కుమారుడు. అల్లా దయ వల్ల వారు శ్రీమతికి సోదరుడు.

వారి తాత సయ్యద్ మహ్మదుల్లా షా సాహిబ్, సయ్యద్ అబ్దుల్ సత్తార్ షా సాహిబ్ రజి గారి కుమారుడు. హజ్రత్ డాక్టర్ సయ్యద్ అబ్దుల్ సత్తార్ షా సాహిబ్ రజి నిష్ఠాపరత మరియు దైవభక్తిలో ఉన్నత స్థాయికి చేరుకున్నారు. అతను చాలా వినయం మరియు అల్లా యొక్క హక్కులు మరియు అతని సృష్టి యొక్క హక్కులను నెరవేర్చడంలో ముందున్నాడు. హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి అబ్దుల్ సత్తార్ షా సాహిబ్ రజిను గురించి ఒక సంఘటనను వివరించారు. వారు రజి ఇలా వ్రాసారు "వారే నాకు స్వయంగా చెప్పారు (డాక్టర్ సయ్యద్ అబ్దుల్ సత్తార్ షా సాహిబ్ రజి స్వయంగా హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజికు తెలియజేశాడు) ఒకసారి, హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు, ఇది వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఇంటిలో నివసించు సమయం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మేకలను సద్కాగా ఇచ్చారు. నేను కూడా అక్కడే ఉన్నానని డాక్టర్ సాహిబ్ చెప్పారు. నేను రాత్రి వేళ హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి ఉన్నాను. వారికి మందులు ఇచ్చేవాడిని. ఉదయం, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరామర్శించుటకు వచ్చినప్పుడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి ఇలా అన్నారు, 'హుజూర్, డాక్టర్ సాహిబ్ రాత్రంతా నా దగ్గరే మేలుకువగా ఉండి, నాకు మందులు ఇచ్చి, నన్ను చూసుకున్నారు.' అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి మాటకు సంతోషించి ఇలా అన్నారు. వారిని చూసి నేను గర్వపడుతున్నాను. ఈ కుటుంబం స్వర్గానికి కట్టుబడి ఉంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ మాటలను కొన్ని సార్లు పునరావృతం చేశారు. డాక్టర్ అబ్దుల్ సత్తార్ షా సాహిబ్ రజిను గురించి ఇలా పదే పదే పలికారు. **(సిరత్ అల్-మహదీ, వాల్యూం. 1, భాగం 3, పేజి. 545, రివాయత్ నం. 563)**

సయ్యద్ మౌలూద్ షా సాహిబ్ రబ్వాలో విద్యను అభ్యసించారు. వారు తన మెట్రిక్యులేషన్ మరియు ఇంటర్‌ను అక్కడే పూర్తి చేసారు, ఆపై వారు లాహౌర్ ఇంజనీరింగ్ కళాశాలలో చేరారు మరియు మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీని పొందారు. పాకిస్థాన్‌లోని పలు కంపెనీల్లో పనిచేశారు. ఆ తర్వాత నైజీరియాలోని ఓ కంపెనీలో ఇంజనీర్‌గా కూడా పనిచేశారు. అల్లా దయ వల్ల మంచి జీవితం గడిపారు.

వారి నికాహ్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ నేతృత్వంలో జరిగింది. తన ఉపన్యాసంలో, హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ ఇలా అన్నారు, " వైవాహిక సంబంధం చెట్టు అంటుకట్టు లాంటిది, ఇది ప్రారంభంలో చాలా జాగ్రత్తగా ఉండాలి." కొన్నిసార్లు నేను ఈ పాత నికాహ్ ఉపన్యాసాలను చదువుతాను ఎందుకంటే ప్రజలు తమ సంబంధాలను ఎలా సరిగ్గా కొనసాగించగలరని అడుగుతారు మరియు ఇవి మనం గుర్తుంచుకోవలసిన మార్గదర్శక భాగాలు. అందుకే కొన్నిసార్లు నేను నా శుక్రవారం ఉపన్యాసాలలో పూర్వపు ఖులాఫాల మార్గదర్శకత్వాన్ని ప్రస్తావిస్తాను మరియు సందర్భానుసారంగా, నికాహ్‌లలో కూడ వాటిని ప్రస్తావించుతాను.

మొత్తానికి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ ఇలా అన్నారు, "...వారు ప్రారంభంలో జాగ్రత్తగా ఉండాలి. పవిత్ర ఖురాన్ యొక్క మార్గదర్శకత్వం ప్రకారం, ఈ అంటుకట్టుట తప్పనిసరిగా 'సత్యం ' అనే దారంతో ముడిపడి ఉండాలి. మరో మాటలో చెప్పాలంటే, ఇది సంపూర్ణ సత్యంతో ముడిపడి ఉండాలి మరియు ఈ విధంగా సంబంధాన్ని రక్షించవచ్చు.

ఈ బాధ్యత భార్యాభర్తలదే కాదు, వారి కుటుంబాలు, వారి పరిసరాలు మరియు వాస్తవానికి వారి స్నేహితులపై కూడా ఉంటుంది, లేకపోతే చెడు ఆలోచనలు, కబుర్లు, అసహనం మరియు కోపం ఫలితంగా అనేక అలవాట్లు అభివృద్ధి చెందుతాయి. వాటిని అడ్డుకోవడానికి సత్యవాక్కు అనేది బలమైన దారంల పనిచేస్తుంది.

మరల హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ ఇలా అన్నారు, "నేను ప్రకటించబోయే నికాహ్ రెండు కుటుంబాలకు, సమాజానికి మరియు మానవాళికి శుభప్రదముగా ఉండేలా దేవుడు వారిని తీర్చిదిద్దుగాకా!. వారి సంతానం విశ్వాసానికి సేవకులుగా మారాలి." "నా చెల్లెలు అమాతుల్ హకీం సాహిబా కుమారుడు సయ్యద్ మౌలూద్ షా సాహిబ్ మరియు సయ్యద్ దావూద్ ముజఫర్ షా సాహిబ్ మరియు డాక్టర్ సయ్యద్ గులాం ముజ్తబా సాహిబ్ కుమార్తె లుబ్నా షాబాజ్ సాహిబా మధ్య ఈ సంబంధం కుదురింది. " డాక్టర్ సాహిబ్ గురించి వారు రహ్మ ఇలా అన్నారు, "వీరు పశ్చిమ ఆఫ్రికాలో అంకితభావంతో సేవలందించిన ప్రారంభ వైద్యులలో డాక్టర్ సాహిబ్ కూడా ఉన్నారు. అల్లా అతని చేతిలో స్వస్థతను ఉంచాడు మరియు అతను నిష్ణాతుడైన సర్జన్‌గా పనిచేశాడు, మొదట ఘనాలో, ఆ తర్వాత కొంతకాలం నైజీరియాకు పంపబడ్డాడు, అక్కడ అతను కొంత కాలం అంకిత భావంతో సేవను పూర్తి చేశారు. వారు తరువాత గుండె సమస్యలతో బాధపడ్డారు, దాని కారణంగా వారు తిరిగి రావలసి వచ్చింది. మరల హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారు వారి కోసం ప్రార్థించారు, "సర్వశక్తిమంతుడైన అల్లా అతనికి ఆరోగ్యాన్ని ప్రసాదించుగాకా!, మరియు వారు ఆఫ్రికాకు తిరిగి వెళ్ళడానికి వీలు కల్పించుగాకా!." సర్వశక్తిమంతుడైన అల్లా ఈ ప్రార్థనను అంగీకరించాడు మరియు తరువాత వారు వెళ్ళగలిగారు. మరియు ఆఫ్రికాలో చాలా కాలం పాటు సేవ చేసే అవకాశం వారికి లభించింది. మరల హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారు ఇలా దుఆ చేశారు. "సర్వశక్తిమంతుడైన అల్లా సయ్యద్ మౌలూద్ అహ్మద్ సాహిబ్ కు జమాఅత్‌కు సేవ చేయు భాగ్యాన్ని కల్పించుగాకా!. ఆ తరువాత వారు స్వచ్ఛందగా చేయదలచిన సేవలన్నింటిని చేశారు. **(ఖుత్బాతే నాసిర్, సంపుటి 10, పేజి 656-657, ఖుత్బా నిఖా 25 నవంబర్ 1977)**

వారి కుమారుడు సయ్యద్ సవూద్ అహ్మద్ సాహిబ్ ఇలా తెలిపారు. "నా తండ్రి ఎప్పుడూ ప్రార్థనలు చేయడంలో క్రమం తప్పకుండా ఉండేవాడు. అతను ఫజర్ తర్వాత పవిత్ర ఖురాన్ పఠించేవాడు. వాస్తవానికి, అతను తహజ్జుద్ కూడా క్రమం తప్పకుండా చదువేవారు. (అతని ఈ గుణం గురించి నాకు కూడా తెలుసు.) అతను పవిత్ర ఖురాన్‌ను చాలా చక్కగా పారాయణం చేసేవారు. మరల ఇలా తెలిపారు. "నిద్రపోయే ముందు, వారు మాకు పూర్వీకుల కథలు మరియు సంఘటనలు చెప్పేవారు. వారు చందాలను కూడ క్రమం తప్పకుండా చెల్లించేవారు. మమ్ములను కూడ క్రమం తప్పకుండా చందాలు చెల్లించాలని నచ్చజెప్పేవారు. వారు మాకు పాకెట్ మనీ ఇచ్చినప్పుడు కూడా, మొదట చెందా చెల్లించమని చెప్పేవారు. మాకు ఎవరైన ఈదీ (పండుగ కానుక )ఇచ్చిన కూడ దాని నుండి కూడా చందా చెల్లించమని సలహా ఇచ్చేవారు. వారు మాలో ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ఫైల్‌ను తయారు చేశారు. అదేవిధంగా, వారు తన పిల్లలను వాసియత్ సంస్థలో చేర్చినప్పుడు, ఒక్కొక్కరి రికార్డును ఒక్కొక్క ఫైల్‌లలో ఉంచేవారు. తమ ఫైల్‌ను కూడ ఏర్పాటు చేసుకున్నారు. వ్యక్తిగతంగా అన్ని చందాలను వారే క్లియర్ అయ్యేలా చూసుకున్నారు. రంజాన్‌లో ఉపవాసం ఉండటమే కాకుండా షవ్వాల్‌లో కూడా ఉపవాసం ఉండేవారు. పవిత్ర ఖురాన్‌ను రెండుసార్లు పూర్తిగా పఠించేవారు మరియు రంజాన్ సందర్భంగా దానిని మూడవసారి పూర్తి చేయడానికి ప్రయత్నించేవారు.

మరల ఇలా వ్రాసారు. చాలా ఖచ్చితమైన మనిషి. చాలా పారదర్శకముతో ఉండేవారు. సూటిగా ఉండేవారు. చాలా స్నేహపూర్వకంగా ఉండేవారు. ఇతరులతో బాగా పరిచయమైనా లేదా కొత్తగా పరిచయమైనా, వారు పరిచయాన్ని కొనసాగించేవారు. మరియు ఇతరుల యోగక్షేమాలను విచారించే మార్గాలను కనుగొనేవారు. పెద్దవారైనా, చిన్నవారైనా అందరితో మర్యాదగా ప్రవర్తించేవారు. ఎవరి కోసం ఎలాంటి దురుద్దేశాన్ని కలిగి ఉండేవారు కాదు. ఎప్పుడూ ఎలాంటి

ఎవరి పట్ల పక్షపాతాన్ని కలిగి ఉండేవారు కాదు. ఇతరులు ఎంత క్రూరంగా ఉన్నా, అతను ఎల్లప్పుడూ ప్రతిస్పందనగా మంచి నీతిని ప్రదర్శించేవారు. ఎవరైనా చాలా క్రూరంగా వ్యవహరించినచో, అంతరాన్ని తగ్గించడానికి వారే స్వయంగా వారిని పలుకరించేవారు. ఇవి వారి కొడుకు మాత్రమే చెప్పిన విషయాలు కావు. వారు నిజంగా ఈ అద్భుతమైన లక్షణాలను కలిగి ఉన్నాడని నేను కూడ స్వయంగా చూశాను. ఇది నేను ప్రత్యక్షంగా చూశాను మరియు వారిని గురించి తెలిసిన మరియు సానుభూతి తెలిపిన వారిలో చాలా మంది ఈ విషయాన్ని వ్రాసారు మరియు వారిలో ఈ లక్షణాలు ఉన్నాయని చెప్పారు.

మరల వారి కొడుకు ఇలా వ్రాశాడు, "ఒకసారి, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి విదేశాలకు వెళ్లి వారి కోసం ఒక బొమ్మను బహుమతిగా తీసుకు వచ్చారు. వారు దానిని తెరిచి ముక్కలుగా చేసాడు. హజ్రత్ ముస్లే మౌవూద్ రజి అతనితో, 'నేను మీ కోసం ఒక బహుమతిగా తెచ్చాను మరియు మీరు దానిని ముక్కలుగా చేశారు' అని అన్నారు. దానికి సమాధానంగా, వారు 'నేను ఇప్పుడే దాన్ని సరిచేస్తాను' అని చెప్పారు. మరియు వారు దానిని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి సరిచేశారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇతనిని ఇంజనీర్‌ని చేయమని అతని తల్లికి చెప్పారు. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి గారి ఈ మాటలు నెరవేరాయి. తర్వాత వారు అద్భుతమైన ఇంజనీర్ అయ్యారు.

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి కు చెందిన చాలా ఉపయోగకరమైన సలహాలు ఉన్నాయి, నేను మీ ముందు ప్రస్తావించుతాను.

ఒకసారి, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి సింధ్‌లోని తమ వ్యవసాయ భూమిని సందర్శిస్తున్నారు. ఆ రోజుల్లో వీరు (మృతుడు) కూడా అక్కడే ఉన్నాడు. ఇతడు తన తండ్రితో కలిసి హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి తో పాటు భూమిని పర్యటిస్తూ, మూల్యాంకనం చేస్తున్నాడు. బహుశా ఆ సమయంలో, మామిడి పండ్ల కాలం వచ్చింది. మరియు పండ్లు ఉన్నాయి. పండ్లతోటల కాంట్రాక్టర్లు పండ్లను తెంపించి కుప్పలుగా క్రింద పోశారు. తోటను కౌలుకి ఇవ్వడం జరిగింది. అలా కౌలుకు ఇవ్వడం వలన ఆ తోట మరియు పండ్లు కౌలుదారిడివి అవుతాయి. ఈ విధంగా, పండు వారికే చెందుతాయి.. అందులో కొంత భాగాన్ని యజమాని కోసం ఉంచారు. మొత్తానికి కాంట్రాక్టర్ పండ్లను తెంచుకుని కుప్పలుగా పోశాడు. ఆ సమయంలో చిన్నప్పుడు సయ్యద్ మౌలూద్ సాహిబ్ కుప్పలో నుండి మామిడి కాయను తీసుకున్నాడు. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి అతనితో, "వెళ్లి దాన్ని అక్కడే వేయుము. ఇది ఇకపై మీకు చెందినది కాదు, కాంట్రాక్టర్‌కు చెందినది అని అన్నారు.

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇతరులకు తర్బియాత్ చేయు పద్ధతి ఇది. తమకకు వచ్చే వాటాలో మామిడిపండును తీసి ఇస్తామని, ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పవచ్చు కానీ, అందుకు విరుద్ధంగా మనవడికి ఈ విధంగా పాఠం నేర్పారు.

మరల సయ్యద్ మౌలుద్ కుమార్తె, మరియా ఇలా తెల్పింది, "వారు తరచుగా పవిత్ర ఖురాన్ పఠించేవారు మరియు రూహానీ ఖజాయిన్ మరియు మల్ఫుజాత్ చదివేవారు.

వారు తఫ్సీర్-ఎ-కబీర్ చదువుతాడని మరియు దాని గురించి అతనికి చాలా లోతైన జ్ఞానం ఉందని కూడా నాకు తెలుసు. వారు తన జ్ఞానాన్ని ఇతరుల ముందు ప్రదర్శించేవారు కాదు. అయినప్పటికీ, ఎవరైనా ఎప్పుడైనా ఒక ప్రశ్న అడిగినా లేదా సమస్యను లేవనెత్తినా, వారు ప్రతిస్పందనగా గొప్ప సూచనలు ఇచ్చేవారు. ఇతరులు కూడాఈ విషయం గురించి నాకు వ్రాశారు. "మేము ఏదైనా మతపరమైన లేదా లౌకిక విషయం గురించి అడిగినా," (అతని కుమార్తె చెప్పింది), "వారు అద్భుతమైన సమాధానం ఇచ్చేవారు. వారు ఎల్లప్పుడూ మాలో ప్రార్థన యొక్క అలవాటును పెంపొందించారు. మరియు 'ప్రార్థించండి మరియు విషయాన్ని అల్లాహ్‌కు వదిలివేయండి' అని చెప్పేవాడు.

"సర్వశక్తిమంతుడైన అల్లా అతనికి క్షమాపణ ప్రసాదించుగాకా!, అతనిని కరుణించి, అతని భార్య మరియు పిల్లలను కాపాడుగాకా!, మరియు అతని సత్కార్యములను అతని సంతానానికి కొనసాగించడానికి వీలు కల్పించు గాకా!

వారి సోదరుడు, సయ్యద్ సుహైబ్ కూడా నాకు వ్రాశాడు, వారి గొప్ప గుణాలలో ఒక గుణమేమనగా, వారు ఎల్లప్పుడూ సంతోషంలోనైన, బాధలోనైన ముందుగా పరామర్శించి పలుకరించేవారు. ఒకవేళ ఎవరైనా అనారోగ్యం పాలైతే వారిని సందర్శించే మొదటి వ్యక్తి అవుతాడు.

హనీఫ్ మహమూద్ సాహిబ్ అనే మిషనరీ ఇలా వ్రాశాడు, "నాకు ఇస్లామాబాద్‌లో అతనితో పరిచయం ఏర్పడింది. అతను చాలా సరళంగా, పరిశుభ్రమైన దుస్తులు ధరించేవారు, నిశ్శబ్దంగా ఉన్నాడు మరియు సాధువు మరియు దేవదూతల స్వభావాన్ని కలిగి ఉండేవారు. ముఖ్యంగా జీవిత-భక్తులు మరియు మిషనరీల పట్ల ఆయనకు అధిక గౌరవం ఉండేది. అతను రబ్వాకు వచ్చినప్పుడు, ఇస్లామాబాద్‌లో మేము కుదుర్చుకున్న సంబంధాన్ని అతను సమర్థించాడు. నన్ను కలవడానికి తరచుగా మసీదులో వెతుకుతూ ఉండేవాడు. మేము అతనిని ప్రార్థనల కోసం అభ్యర్థించినప్పుడల్లా, అతను ఎల్లప్పుడూ దుఆలు చేసేవాడు మరియు విషయాలు ఎలా మారాయని అడిగేవాడు. చెప్పినట్లుగా, సర్వశక్తిమంతుడైన అల్లా వారి పిల్లలకు వారి సద్గుణాలను కొనసాగించేలా చేయును గాక.

రెండవ ప్రస్తావన గౌరవనీయమైన ఇక్మీద్ ఆగ్ ముహమ్మద్ సాహిబ్ గారిది. వీరు బుర్కినా ఫాసోలోని డోరీ ప్రాంతంలో మహ్దియాబాద్ జమాత్ స్థానిక అధ్యక్షుడిగా ఉన్నారు. 65 ఏళ్ల వయసులో ఆయన ఇటీవల కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. వారి జ్ఞాపకార్థం వారి ఇద్దరు వితంతువులు, 10 మంది కుమారులు మరియు ఐదుగురు కుమార్తెలు ఉన్నారు.

మిషనరీ ఇన్‌ఛార్జ్ ఇలా వ్రాశాడు, "అతను చాలా బలంగా మరియు ఆరోగ్యంగా ఉన్నాడు. ఇటీవల, నేను అమరవీరుల కుటుంబాలను పరామర్శించడానికి డోరీకి వెళ్లాను, అతను స్వయంగా వారి ఇళ్లలో అమరుల కుటుంబాలకు నివాసాన్ని కల్పించారు. అమరవీరుల కుటుంబాలకు జమాత్ కొత్త ఇళ్లను నిర్మించింది, మరియు అతను వారికి స్థిరపడేందుకు సహాయం చేస్తున్నాడు. "రెండు రోజుల తర్వాత, అతను ఇంటికి తిరిగి వచ్చాడు. అప్పుడే అతను మూర్ఛపోయాడు. అతను తీవ్రమైన గుండెపోటుకు గురయ్యాడు మరియు మరణించాడు.

1999 లో, అతను అహ్మదీయత్‌ను అంగీకరించే గౌరవాన్ని పొందాడు. అహ్మదీ అయిన తర్వాత, అతను అల్-హాజ్ ఇబ్రహీం బిడిగా సాహిబ్‌తో నివసించడానికి మహదియాబాద్‌కు వెళ్లాడు. అతను అల్-హాజ్ ఇబ్రహీం బిడిగ సాహిబ్‌తో కలిసి బోధించడానికి సమీప గ్రామాలకు వెళ్లేవాడు. బోధన ద్వారా, అతను అనేక కొత్త స్థానిక జమాత్‌లను స్థాపించాడు. అతను ప్రభుత్వ ఉద్యోగి, వన్యప్రాణి మరియు వన్యప్రాణుల మంత్రిత్వ శాఖలో ఫారెస్ట్ గార్డుగా పనిచేస్తున్నాడు. ఆ ప్రాంతంలో ఉగ్రవాదులు చెలరేగడంతో అతను ఉద్యోగం కోల్పోయాడు. పంటలు పండినప్పుడు, అతను జకాత్ కోసం అంకితం చేసిన పంటలో తన భాగాన్ని మిగిలిన సభ్యుల నుండి వేరు చేస్తాడు. అతను జకాత్‌కు సంబంధించిన అన్ని లెక్కలు వేసి, దానిని ఆర్థిక కార్యదర్శికి సమర్పించి రశీదు పొందేవాడు. మహ్దియాబాద్‌లో ఐదేళ్లపాటు స్థానిక అధ్యక్షుడిగా పనిచేసే అవకాశం కూడా లభించింది. అతను చాలా మృదువు మరియు ప్రశాంత స్వభావాన్ని కలిగి ఉన్నాడు. అతను ఎప్పుడూ కోపం తెచ్చుకోడు. 11 జనవరి 2023న ఉగ్రవాదులు మహదియాబాద్‌పై దాడి చేసినప్పుడు, అతను అప్పటికే మగ్రిబ్ ప్రార్థన చేసిన తర్వాత ఇంటికి తిరిగి వచ్చాడు. ఆ సంఘటన తరువాత, జమాత్ సభ్యులలో గొప్ప భయం మరియు భయాందోళనలు ఉన్నాయి. బలిదానాల కారణంగా ప్రజలు కూడా అల్లాడిపోయారు. ప్రజలకు ఓదార్పునిస్తూ భరోసా ఇచ్చారు. మహ్దియాబాద్ ప్రజలను డోరీకి తరలించమని నేను అతనికి మళ్లీ సూచించినప్పుడు, అతను చాలా శ్రద్ధతో ఈ పనిని పూర్తి చేశాడు. ప్రజలకు బలం చేకూర్చి చైతన్యం నింపాడు. అతను తన పర్యవేక్షణలో సభ్యులందరినీ డోరీకి తరలించడానికి సన్నాహాలు చేశాడు మరియు అతని మరణం వరకు, అతను అమరవీరుల కుటుంబాలందరి అవసరాలను చూసుకున్నాడు.

డోరీలోని మిషనరీ రాణా ఫరూఖ్ సాహిబ్ ఇలా వ్రాశాడు, "ప్రతిరోజూ, ఫజర్ నమాజ్ తర్వాత, అతను అమరవీరుల కుటుంబాలందరికీ సలాంలు తెలియజేయడానికి మరియు వారి యోగక్షేమాలను అడగడానికి వెళ్ళేవారు. ఎప్పుడైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరించేందుకు ప్రయత్నించేవారు. ప్రస్తుతం, డోరీలోని వివిధ స్థానిక జమాత్‌లలో సుమారు 800 మంది ప్రభావిత సభ్యులు ఉన్నారు. వాళ్ళందరినీ చూసుకునేవారు. వారికి సేవ చేసేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉండేవారు. వారు క్రమం తప్పకుండా నమాజ్‌లను సల్పేవారు. మరియు జమాత్‌కు ఎల్లప్పుడూ తన పూర్తి సహకారాన్ని అందించేవారు. ఇతరులను కూడా అలా చేయమని ప్రోత్సహించేవారు.

సర్వశక్తిమంతుడైన అల్లా అతనికి క్షమాపణ ప్రసాదించి, దయ చూపుగాక. వారి పిల్లలకు మరియు వారు విడిచిపెట్టిన వారికి సహనాన్ని మరియు శక్తిని ప్రసాదించుగాకా! మరియు వారి సద్గుణాలను కొనసాగించడానికి వారిని కూడా అవకాశాన్ని కల్పించుగాకా!. ఆమీన్.

## హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి జర్మని పర్యటన.

(గత సంచిక తరువాత)

పురుషులతో భేటి కార్యక్రమము 5 గంటల 12 నిమిషాలకు ముగిసిన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ బైతు స్సుబూహ మస్జిద్ బయటికి వచ్చారు. ఆపై " అల్ అయిన్ ముబైల్ క్లీనిక్ నెం 2" ను పరిశీలించారు. ఈ క్లీనిక్‌ను జర్మనీ హ్యూమానిటి ఫస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసింది.

యు.కే జమాఅత్‌కు చెందిన ఒక యువకుడు శ్రీ॥ శే ॥కమాల్ ఆఫ్తాబ్ గారు ఈ క్లీనిక్ కోసం నగదును సేకరించడం ప్రారంభించగా, ఆ తరువాత ఖుద్దాముల్ అహ్మదియ్య యుకే వారు ఆ నగదును అందించారు. హుజూర్ అన్వర్ గారు జర్మనీ వారికి నగదును అందించమని, తద్వారా ఆ క్లీనిక్‌ను ఏర్పాటు చేయమని సూచించారు. కావున జర్మనీకి చెందిన హ్యూమానిటిఫస్ట్ ఈ ముబైల్ క్లీనిక్‌ను ఏర్పాటు చేసింది.

హుజూర్ అన్వర్ గారు ఈ క్లీనిక్ చెందిన అన్ని మిష్నరీల పని తీరును గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఆ క్లీనిక్‌ను గూర్చి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్న తరువాత అల్ హందులిల్లాహ్ చాలా బాగా ఏర్పాటు చేశారని కొనియాడారు. ఆ ముబైల్ క్లీనిక్‌యే గాకుండా దానికి సంబంధించిన రెండవ భాగాన్ని వేరుగా ఏర్పాటు చేశారు. ఈ రెండవ భాగంలో కన్నులను పరిశీలించడంతో పాటు అక్కడ కళ్ళజోడులను వంటి వాటిని తయారు చేయడం జరుగుతుంది. ఇకపోతే అల్ అయిన్ ముబైల్ క్లీనిక్ నెం 2లో కంటికి చెందిన ఆపరేషన్స్ చేయడం జరుగుతుంది.

ఇంతకు ముందే హ్యూమానిటి ఫస్ట్ జర్మనీ వారు కొన్ని సంవత్సరాలకు పూర్వమే అల్ అయిను ముబైల్ క్లీనిక్ నెం 1 ని ప్రారంభించారు. హుజూర్ అన్వర్ గారు తమ జర్మనీ పర్యటణలో భాగంగా దానిని పరిశీలించి, ప్రారంభించారు. ఆ క్లీనిక్ ప్రస్తుతం ఆఫ్రీకాలోని బెనీన్ మరియు టోగోకు చెందిన దేశాలలో సేవలను అందిస్తున్నది.

ఈ ముబైల్‌క్లీనిక్ నెం 1 ద్వారా ఇప్పటి వరకు 3500ల కంటి ఆపరేష్నలను చేయడం జరిగింది. ఇప్పుడు ఈ ముబైల్ క్లీనిక్ నెం 2 ను యుగాండాకు పంపించడం జరుగుతుంది.

ఈ క్లీనిక్‌ను పరిశీలించిన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ కార్యక్రమము ప్రకారం తమ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ కుటుంబాల వారిగా భేటి కార్యక్రమము ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమములో 15 కుటుంబాల సభ్యులు హుజూర్ అన్వర్‌ను కలిసే భాగ్యాన్ని పొందారు.

ఈ కుటుంబాలు జర్మనీకి చెందిన 6 జమాఅత్‌లతో పాటుగా పాకిస్తాన్, ఇండియా, నైజిరియా మరియు టోగో నుండి వచ్చిన కుటుంబాలు. ఈ సభ్యులందరు తమ తమ కుటుంబ సభ్యులతో కలిసి తమ ప్రియమైన ఖలీఫాతో గ్రూపు ఫోటో దిగే భాగ్యాన్ని కూడ పొందారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఎంతో ప్రేమగా విద్యార్థుని విద్యార్థులకు పెన్నును బహుకరించారు. అదే విధముగా చిన్న పిల్లలకు చాక్లెట్స్‌ను పంచిపెట్టారు.

ఈ భేటి కార్యక్రమము మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళారు.

2 గంటలకు హుజూర్ అన్వర్ గారు మస్జిద్‌కు చేరుకొని జొహర్ మరియు అసర్ నమాజ్‌లను కలిసి చదివించారు. నమాజ్‌ల తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాస గృహానికి వెళ్ళిపోయారు.

**వివిధ కుటుంబాలతో హుజూర్ అన్వర్ భేటి కార్యక్రమము.**

కార్యక్రమము ప్రకారం 6గంటల 10 నిమిషాల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ కార్యాలయానికి విచ్చేసారు. ఆపై వివిధ కుటుంబాలతో భేటి కార్యక్రమును ప్రారంభించారు. ఈ రోజు సాయంత్రపు ఈ కార్యక్రమములో మొత్తం 39 కుటుంబాలకు చెందిన 134 మంది సభ్యులు తమ ప్రియతమ ఖలీఫాను కలిసే భాగ్యాన్ని పొందారు. ఈ కుటుంబాలు జర్మనీకి చెందిన ఈ క్రింది జమాఅత్‌ల నుండి వచ్చారు.

1) హెలి బ్రోన్, 2) వెంగర్టెన్, 3)అఖన్, 4) రోడాగు, 5) ప్రెయిన్‌షిమ్ 6) ఫంగ్‌స్టాండ్, 7)రుష్లేల్ షిమ్, 8)డ్రమ్‌స్టడెట్ 9)బర్ఘాసాల్, 10)వేలిబ్లింజన్, 11) హోఫ్ 12) మైనజ్, 13) ఫ్రాంన్కెన్‌తాల్ 14)నొఇసనబర్గ్ 15) బోన్ 16)హాన్నోర్, 17)ప్రెనిషిమ్ 18)ట్రైర్, 19) వేజ్‌బాన్, 20) ఓస్నా బర్క్ 21) కోబులెంజ్ 22) కాసల్ 23) కార్ల్సన్. మొ॥ జమాఅత్‌ల నుండి ప్రయాణించి చేరుకున్నారు.

మరికొన్ని జమాఅత్‌ల నుండి వచ్చిన కొన్ని కుటుంబాలు మాత్రం చాలా సుదూర ప్రయాణం చేసి అక్కడికి చేరుకున్నారు. .ట్రేర్ నుండి వచ్చిన సభ్యులు సుమారు 208 కిలో మీటర్ల దూరంను ప్రయాణించగా, వెలిబ్లిన్‌జన్ నుండి వచ్చిన వారు సుమారు 212 కిలోమీటర్ల దూరంను ప్రయాణించారు. అదే విధముగా ఆఖన్ నుండి వచ్చిన వారు 260 కిలో మీటర్ల దూరం ప్రయాణించారు. ఓస్నాబర్క్ నుండి వచ్చిన వారు 355 కిలో మీటర్ల దూరంను ప్రయాణించారు. హన్నోఓవర్ నుండి వచ్చిన వారు 344 కిలో మీటర్ల దూరంను ఆ తరువాత వెంగట్రన్ నుండి వచ్చిన వారు 389 కిలో మీటర్ల దూరంను ప్రయాణించారు. ఈ కుటుంబసభ్యులందరు తమ ప్రియమైన ఖలీఫాతో ఫోటో దిగే భాగ్యాన్ని పొందారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఎంతో ప్రేమతో విద్యార్థిని విద్యార్థులకు పెన్నులను బహూకరించారు. అదే విధముగా చిన్న పిల్లలకు చాక్లెట్స్‌ను పంచిపెట్టారు.

ఈ రోజు హుజూర్ అన్వర్‌తో భేటి అయినా వారిలో అనేక మంది తమ జీవితంలో మొదటిసారిగా తమ ప్రియమైన ఖలీఫాను కలిసే భాగ్యాన్ని పొందినవారే ఉన్నారు.

హుజూర్ అన్వర్‌ను కలిసిన వారి విశ్వాసభరిత ప్రభావపూర్వక ఘట్టాలు:

సింద్‌కు చెందిన ఉమర్ కోట్ నుండి వచ్చిన ఒక మిత్రుడు సయీదుల్లాహ్ గారు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా తెలియజేశారు: నేను నా జీవితంలో మొదటిసారిగా హుజూర్ అన్వర్ గారిని కలిసాను. ఆ సమయంలో నన్ను నేను అదుపు చేసుకోలేక పోయాను. మానవుడు హుజూర్ గారి కార్యాలయంలోకి ప్రవేశించినచో అన్నింటిని మర్చిపోతాడు. హుజూర్ అన్వర్ గారి ముఖముపై నుండి చూపు మరలదు. అహ్మదీయులందరు తప్పకుండా హుజూర్ అన్వర్‌ను కలవాలి. అంతేగాకా తమ పిల్లలను కూడ హుజూర్‌తో కలిపించాలి. ఎంతో పవిత్రమైన స్థలానికి వచ్చిన మహానందము మానవునికి కల్గుతుంది.

బంగ్లాదేశము నుండి వచ్చిన మరొక మిత్రుడు అసదుజ్జమాన్ గారు ఈ విధముగా తెలిపారు: నేను హుజూర్ అన్వర్‌ను మొదటిసారిగా కలిసాను. ఆధ్యాత్మికతతో నిండిన హుజూర్ అన్వర్ గారి ముఖము చూసినప్పుడు ఒక అద్భుత ప్రభావం కల్గింది. మానవుడు అన్ని ఆలోచనలను మర్చిపోతుంటాడు. స్వయముగా మానవుడు ఒక తేజస్సులోకి దిగుతున్న భావన కల్గుతుంది. నా కుటుంబసభ్యులందరు హుజూర్ అన్వర్ ను కలుసుకోవడం వలన నేను చాలా అదృష్టవంతుడిగా భావిస్తున్నాను. అదే విధముగా రబ్వా పాకిస్తాన్ నుండి వచ్చిన మరొక మిత్రుడు ఆమిర్ షహజాద్ గారు ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా ఈ రోజు హుజూర్ అన్వర్‌ను కలిసే భాగ్యాన్ని కల్గించినందుకు నేను చాలా అదృష్టవంతుడిగా భావించు కుంటున్నాను. ఈ అవకాశం కోసమే మేము చాలా సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నాము. హుజూర్ అన్వర్ గారి ముఖముపై చాలా తేజస్సు ఉన్నది.

మరల పాకిస్తాన్ దేశానికి చెందిన నన్కాన జమాఅత్‌కు చెందిన ఒక మిత్రుడు ఇలా తెలిపాడు: నేను 10 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు మొదటి సారిగా ఖలీఫతుల్ మసీహ్‌ను కలిసాను. ఆ తరువాత 45 సంవత్సరాలకు మరల రెండవసారి ఖలీఫా గారిని కలిసే భాగ్యాన్ని పొందాను. మేము పాకిస్తాన్‌లో ఖలీఫాను చూడడం కోసం ఆత్రూత పడుతుంటాము. ఖలీఫా గారు ఎంతో కరుణామూర్తులు. అల్లాహ్ తాలా అనుగ్రహించిన కరుణామూర్తులు. మానవ మనోభావాలు ఆనందంతో ఉప్పొంగిపోతున్నాయి.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

**హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం జీవిత చరిత్ర.**
**(హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి త్యాగ స్ఫూర్తి.)**

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహి వస్సలాం గారి పావనమైన జీవితంలో వెలుగొందు ప్రత్యేకమైన అంశం హజ్రత్ ముహమ్మద్ సల్లెల్లాహు అలైహి వస్సలాం గారి స్వభావమునకు చెందిన సులక్షణాల పట్ల అత్యంత ప్రేమాభిమానలు అనగా హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) నైజంలో అల్లాహ్ తాలా పై గల అభిమానం తరువాత, వారి ప్రియతమ నాయకుడి అభిమానమే ఇస్లాం చరిత్రలో మరొకరు కనిపించని స్థాయిలో ఒదిగి పోయినది. అంతే గాక వారి (అ) కి వారి ప్రియతమ నాయకుడు, ప్రవక్తలందరికి అధిపతి, దేవుని ప్రేమ స్వరూపుడు. హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా (స) గారి పట్ల త్యాగస్ఫూర్తిని, స్థాయిని చేరుకొనునంతగా అభిమానం కల్గియుండిరి.

మరొక విధముగా తెలుప దలచినచో ఆ మహ ప్రవక్త కోసం తన సర్వస్వంను అర్పించుటయే తన జీవిత లక్ష్యముగా భావించుకొనిరి. నిజమైన అభిమానమునకు కావలసిన అర్హతలన్నియు వారి (అ)లో గలవు. ఆ మహ ప్రవక్త అభిమానముతో వారి (అ) ప్రతి వెంట్రుక ముడిపడి యున్నది. లేదా ప్రవక్తల పట్ల అభిమానం, త్యాగ స్ఫూర్తిలో వారి(అ) పరిపూర్ణ ప్రావీణ్యత లభించినదని చెప్పుకోవచ్చును. ఇంతటి ప్రావీణ్యత నేటి వరకు ఏ ఒక్కరికీ కూడ లభించ లేదు, ఇకపై కూడ మరెవరికీ లభించదు. ఈ ప్రేమాభిమానాలు, ఆకాంక్ష వారి (అ) బాల్యం నుండి వారి అణువణువులో గలదు. వారు (అ) ఇట్లు తెలిపిరిః–

అనగాః– ఓ రసూలుల్లాహ్ః– నేను పాలు త్రాగు వయస్సు నుండి నా అణువణువులో నీ అభిమానం ఒదిగి యున్నది. (ఆయినా కమాలాతే ఇస్లాం పుట;27)

అందువలనే యుక్త వయస్సు ఆరంభములోనే సత్య స్వప్నం ద్వారా వారికి తమ ప్రియతమ నాయకుడు, సృష్టికారకుడు హజ్రత్ ముహమ్మద్ (స) గారిని దర్శించుకునే భాగ్యము లభించినది. ఆ దర్శనభాగ్యం తరువాత నుండి వారి జీవితపు చివరి క్షణం వరకు ప్రవక్తగారి అభిమానంలో లీనమై జీవితంను గడిపిరి. (సీరతుల్ మహ్దీ సంపుటి; పుట 550, రివాయత్ సంఖ్య 572) ప్రవక్త గారి ఆస్థానంలో ప్రథమ ప్రవేశంను గూర్చి అత్యంత అద్భుతముగా వర్ణించుతూ వారు (అ) ఇట్లు తెల్పిరిః–

యుక్త వయస్సు ప్రారంభ సమయంలో ఒక రాత్రి స్వప్నంను చూపాను. ఆ స్వప్నంలో నేను ఒక విలాసవంతమైన భవనంలో యున్నాను. అది చాలా పరిశుభ్రముగా, అందముగా యున్నది. ఆ భవనములో హజ్రత్ ముహమ్మద్ (స) గారిని గూర్చి చర్చించు కోసాగిరి. అచట ఉన్న జనులతో హుజుర్ గారు ఎక్కడు న్నారని నేను ప్రశ్నించితిని. వారు ఒక గది వైపు సంజ్ఞ చేసిరి. నేను ఇతరులతో కలసి ఆ గదిలోకి ప్రవేశింతిని. నేను హుజుర్ (స) గారి సన్నిదికి చేరుకోగానే హుజుర్ (స) గారు నన్ను చూసి చాలా ఆనందించిరి. వారి అంద చందాలు, వారి మృదుత్వము, వారి ప్రేమా, ఆప్యాయతలో కూడిన చూపులు నేటి వరకు నాకు గుర్తున్నవి. వాటిని నేను ఏన్నడు మర్చిపోలేను, వారి ప్రేమ నన్ను ఆకర్షించినది. వారి అందమైన రూపురేఖలు నన్ను వారి అభిమానిగా మార్చి వేసినవి.

(ఆయినా కమాలితే ఇస్లాం, 546)

ఈ దర్శనంలో దైవ ప్రవక్త ముహమ్మద్–ఎ–అరబీ (స) యొక్క తేజోవంతమైన ముఖము వారి (అ) ని ఎంతగా ఆకర్షించి నదనగా వారు (అ) శాశ్వతముగా హుజుర్ గారికి అంకితమైపోయిరి. వారు (అ) తమ ప్రపంచమునే మరచి పోయిరి కాని, ఇంత వైభవోపేతమైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వెలుగును మరచి పోలేక పోయిరి. వారి (స) స్పర్శలన్నింటిని చివరికి వారి హృదయము, మేథస్సును కూడ వారి ప్రియతమ నాయకుడి ఇష్టాను సారమే మలిచివేసిరి. అంతేగాకా తమ కంటూ ప్రత్యేకతయే లేనట్లుగా మహ ప్రవక్త పట్ల విధేయతను ప్రదర్శించితిరి. తమ ప్రియతమ నాయకుడిని అనుసరించగా కలుగు శుభములను గూర్చి వారు (అ) ఇట్లు తెల్పిరిః–

" అల్లాహ్ తాలా హజ్రత్ ఇబ్రాహీం (అ), ఇస్హాక్ (అ), ఇస్మాయిల్ (అ), యాఖూబ్ (అ), యూసుఫ్ (అ), మూసా (అ), మరియమ్మ కుమారుడైనా ఏసుక్రీస్తుతో సంభాషించినట్లు, సంబోధించినట్లుగానే మన మహ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారితో కూడ సంభాషించినాడని, సంబోధించినాడని, మరియు వారిపై అత్యంత తేజోవంతమైన, పావనమైన వాణి అవతరించినదని, అదే విధముగా నాకు కూడ ఆ విధమైన సంభాషణ, సంబోధన భాగ్యమును కూడ కల్గింపజేసినారని, కాని నాకు ఈ భాగ్యము కేవలం హజ్రత్ ముహమ్మద్ సలల్లాహు అలైహి వసల్లం అనుసరణ వలనే లభించినదని నేను ప్రమాణ పూర్వకముగా తెల్పుచున్నాను. ఒక వేళ నేను హజ్రత్ ముహమ్మద్ సలల్లాహు అలైహి వసల్లం సమాజమునకు చెందిన వాడిని కానిచో, నా సత్కార్యములన్ని పర్వతములకు సమనామముగా యున్నా కూడా నాకు ఆ సంభాషణ, సంబోధన భాగ్యము లభించి యుండేది కాదు.

(తజల్లియాతే ఇలాహీ, రూహని ఖజాయిన్ సంపుటి 20, పుట 411-412)

మేము సర్వమునంతయు వారి నుండే పొందితిమి. ఇందుకు నీవే సాక్ష్యం దేవుడా!

ఆ సత్యమును ప్రదర్శించినది కేవలం ఈ దర్శన భాగ్యము మాత్రమే.

మరల ఇట్లనిరిః–

"నేను ఏ ఉపాధ్యాయుని నామమును ఎరుగను – ఎందుకనగా నేను కేవలం ముహమ్మద్ ముస్తఫా (స) గారి పాఠశాలలోనే విద్యను అభ్యసించాను."

అదే విధముగా తమ ప్రియతమ నాయకుడి వైభవమును కీర్తించుతూ వారు (అ) ఎంతో ఘనముగా ఇట్లు తెల్పిరిః–

నా తల, ముహమ్మద్ (స) గారి కాలి దూళికై అర్పితమైనది.

నా హృదయము ఎల్లప్పుడు ముహమ్మద్ (స)కే అంకితమై యుండును.

ప్రవక్త (స) తల నీలాల సాక్షిగా చెబుతున్నా, నేను ముహమ్మద్ (స) యొక్క తేజోవంతమైన ముఖంపై అర్పితుడనైనాను. ఈ మార్గంలో నన్ను హతమార్చినా, కాల్చి వేసినా కూడ నేను వారి ఆస్థానం నుండి వెనుదిరగను.

మొత్తానికి హజ్రత్ ముహమ్మద్ (స) ప్రేమలో వారు (అ) పూర్తిగా లీనమైయారు. ప్రపంచము నా గూర్చి ఏమి అనుకుంటుంది?. నా గూర్చి ప్రజలుఏ విధముగా సంభాషించు కుంటున్నారనే చింతన కూడ వారికి ఏమాత్రం ఉండేది కాదు. కేవలం వారికి, వారి నాయకుని పట్ల స్వచ్ఛమైన ప్రేమ ధ్యాస మాత్రమే ఉ ండేది.

దేవుని తరువాత ఒకవేళ నేను ఎవరినైన ఆరాదిస్తున్నచో అది కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంగారినే.

అలా చేయడం ఒకవేళ అవిశ్వాసమైనచో ప్రపంచములో నాకన్న పెద్ద అవిశ్వాసుడు మరెవ్వరు లేరని నేను తెలుపుచున్నాను.

దేవునిపై గల ప్రేమ తరువాత నేను హజ్రత్ ముహమ్మద్ (స) ప్రేమలో లీనమైనాను. ఒక వేళ ఎవరి దృష్టిలోనైన ఈ విషయం అవిశ్వాసమైనచో దేవుని పై ప్రమాణం చేసి తెలుపుచున్నాను, ప్రపంచములో అందరికన్న పెద్ద అవిశ్వాసున్ని నేనే.

వాస్తవమేమనగా ప్రేమాభిమానాలు గల ప్రపంచంలో ఇది చాలా అరుదైన పంక్తి.

**అభిమానాలు, త్యాగములు, స్ఫూర్తిల, ఆధారముః–**

ప్రేమ, కస్తూరి సువాసన ఆ రెండు ఎంత దాచినా దాగవు. అన్ని చోట్ల వాటిని గూర్చి చర్చలు జరుగుతూనే ఉంటాయి. హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) హృదయములో తమ నాయకుడు హజ్రత్ ముమమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లం కోసం తమ ప్రాణాలను కూడ త్యాగం చేయుటకు సిద్ధపడునంత అభిమానం యుండెను. ఇందుకు ప్రపంచమే ఒక సాక్ష్యం. దైవదూతలు కూడ ఇందుకు సాక్ష్యమిచ్చిరి. తమ కుటుంబ సభ్యులు బందుమిత్రులు, ఇతరులందరు కూడ ఈ విషయన్ని అంగీకరించిరి. ఇదే ఆ ప్రేమాభిమానానికి చెరగని గుర్తింపు. అందువలనే అల్లాహ్! తాలా వారికి ఈ కాలపు మార్గదర్శకత్వపు బాధ్యతలను అప్పగించెను. అందుకే వారు ఇలా తెల్పిరిః–

"ఒక సారి నాపై దైవ వాణి అవతరించినది. దాని అర్థం ఏమిటనగా దైవదూతలు అన్వేషణలో ఉన్నారు. అనగా ధార్మిక పునరుద్ధరణ కోసం దైవాదేశముతో ఉత్తేజంలో ఉన్నారు. కాని ఆ కార్య నిర్వహణ కోసం సరైన వ్యక్తిని పొందలేక పోతున్నారు. అందుకే వారు అన్వేషించ సాగిరి. ఆ అన్వేషణలోనే నేను ఒక స్వప్నములో ఈ విధముగా చూసాను, కొందరు ఒక శ్రద్ధాలుడి కోసం అన్వేషించ సాగిరి. వారిలో ఒక వ్యక్తి నా ముందుకు వచ్చి నా వైపు సంజ్ఞ చేయుచు "హజ రజులున్ యుహిబ్బు రసూలుల్లాహ్" అనగా ఈ వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అమితమైన అభిమానమును కల్గియున్నాడని తెల్పెను. ఈ పదము యొక్క భావం ఏమనగా ఈ కార్యనిర్వహణ కోసం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమను కల్గియుండుట అనివార్యము. కావున ఆ అర్హత ఈ వ్యక్తిలో గలదు. (బరాహీనే అహ్మదియ్య భాగం 4, రూహని ఖజాయిన్;598)

ఇతరుల సాక్ష్యం కోసం బాబు ముహమ్మద్ ఉస్మాన్ లక్నవి గారి ప్రసంగాన్ని ప్రవేశ పెట్టుచున్నాను. వారు 1918 సం॥లో ఖాదియాన్ వచ్చి ఒక హైందవ వ్యక్తి లాలా బడామల్, లేదా బహుశా లాలా మలామల్‌ను కలిసిరి, వీరి ఇరువురి పేర్లు హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) రచనలలో మనకు అనేక మార్లు మనకు తారస పడుతుంటాయి. మీరు హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ)ను బాల్యం నుండి చూసినారు కావున వారి వ్యవాహారశైలి ఎలా యుండెను? అని ప్రశ్నించిరి. అందుకు వారు సమాధానముగా, "నేటి వరకు తమ ప్రవక్త పట్ల ఇంత అభిమానం కల్గియున్నా ఏ ముస్లిం వ్యక్తిని నేను చూడలేదు" (సీరతుల్ మహ్దీ భాగం 3, పుట 19)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian **బదర్** తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9 Thursday, 23 MAY - 2024 Issue No 21

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మొదటి భార్య సంతానము వలన కల్గిన కుమారులలో ప్రథమ కుమారుడు, ఖాన్ బహదూర్ అనే బిరుదును పొందిన శ్రీ॥శ్ర॥ మిర్జా సుల్తాన్ అహమ్మద్ గారు. డిప్టి కమిషనర్ అధికారం నుండి పదవి విరమణ పొంది, ప్రపంచములో తన కంటూ గొప్ప ప్రాముఖ్యతను సాధించుకొనిరి. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వసల్లం గారి జీవితంలో వారిపై విశ్వాసం తీసుకు రాకున్నను, రెండవ ఖలీఫా గారి కాలంలో బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి.

హజ్రత్ బషీర్ అహ్మద్ యం.ఏ (ర) గారు ఇట్లు తెల్పిరిః- వారు అహ్మదీయేతరులుగా ఉన్న రోజులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి సులక్షణాలను, వారి అలవాట్లను గూర్చి తెలుసుకోవలనే కుతూహలం నాలో కల్గినందున, నేను వారిని ప్రశ్నించగా, అందుకువారు ఇలా సమాధానం ఇచ్చిరిః-

“నేను ప్రత్యేకించి నాన గారిలో (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వసల్లం గారిలో) చూసిన విషయము ఏమనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి వ్యతిరేకముగా చిన్న మాటను కూడ సహించే వారు కాదు. ఒక వేళ ఎవరైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి వ్యతిరేకముగా చిన్న మాట మాట్లాడినను వారి (అ) ముఖం ఎరుపు రంగుగా మారేది. కోపం వలన కన్నులు బెదిరింపుగా చూసేవి. వెంటనే అక్కడి నుండి వారు వెళ్లిపోయో వారు.(మరల ఇట్లనిరి) హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని, నాన్న గారు చాలా అభిమానించేవారు, ఇలాంటి ప్రేమను నేను మరోకరిలో చూడలేదు. ఇలా మిర్జా సల్తాన్ అహ్మద్ గారు ఈ మాటనే పదేపదే ఉచ్చరించేవారు”

(సీరాత్-ఎ- తయ్యబా పుట 34, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు.)

అదే విధముగా హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు స్వయముగా ఇలా తెల్పిరిః- “నేను ఒకరోజు తప్పకుండా మరణించ వలసినదే, ఆ ఆకాశ చక్రవర్తిపై మనస్పూర్తిగా ప్రమాణం చేస్తు తెల్పునది ఏమనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గూర్చి చర్చించు నప్పుడు, వారి (స) నామమును ఉచ్చరించు వేళలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కన్నుల వెంట నీరు దారలుగా కారక పోవడంను, నేను ఏన్నడు చూడలేదు. వారి (అ) హృదయము, మేధస్సు శరీరమంతయు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో మునిగి పొయినది.”

హజ్రత్ మౌలాన గులాం రసూల్ రాజీకి గారు, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల మిర్జాగులాం అహ్మద్ గారికి గల ప్రేమాభిమానలను వీక్షించే అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. వారికి హజ్రత్ మౌల్వి ఇమామోద్దిన్ (ర) గారి సన్నిధిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ సలల్లాహు (అ) రచనలలో ఒకటైన ఆయినా కమాలాతే ఇస్లాం, మరియు ఆ రచనలలో గల కొన్ని పద్యాల పుటలు లభించగా వాటిని చూసి వారు ఇట్లు తెల్పిరి.ః-

“నేను పద్యాల పుటలు చదవడం ప్రారంభించగానే అందులో ఈ పద్యమును వచ్చినది.”

ముహమ్మద్ సలల్లాహు అలైహి వసల్లం ఉనికిలో అద్భుత తేజస్సు గలదు.

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికియే అద్భుత వజ్రవైఢూర్యం.

నేను ఈ పద్యమును ప్రారంభము నుండి చివరి వరకు శ్రద్ధతో చదివాను. ఫలితముగా నాలో ఏర్పడిన భావతత్వం వలన నా కన్నుల వెంట నాకు తెలియకుండానే కన్నీటి దారులు ప్రవహించసాగెను. నేను చివరి పంక్తికి,

“వాస్తవానికి మహత్యములు నేడు బహిర్గతము కాకున్నను -ముహమ్మద్ (స) శిష్యుడి ద్వారా అవి నేడు బహిర్గతమగును.”

వరకు చేరుకోగానే ఇంతటి అద్భుత మహత్యమును ప్రదర్శించు ఆ మహా పురుషుని సాన్నిహిత్యం లభించినచో ఎంత భాగుందునో అని హృదయములో ఆ కాంక్ష మెదలయ్యెను. ఆ తరువాత నేను ఆ పద్యమును పూర్తిగా చదివి ఆ పుటను త్రిప్పి చూడగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి మరో పద్యపు లేఖనమును పొందినాను.

నలువైపుల నా దృష్టిని కేంద్రికరించి చూసాను.- హజ్రత్ ముహమ్మద్ (స) వంటి ధర్మమును, నేను ఎక్కడ చూడలేదు.

ఈ పద్యమును కూడ చదువుచూ,

“అవిశ్వాసుడు, మొసగాడు, కపటుడు, అని నాకు నామకరణం చేసారు. సమాజ చింతనలో ఎన్నో పేర్లు పెట్టబడ్డాయి నాకు.”

నేను ఈ పంక్తి వరకు చేరుకోగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నామము అవిశ్వాసుడు మొసగాడు, కపటుడు అని పిలుచూ వారిపై నా హృదయములో చాల కోపం కల్గినది. మౌల్వి ఇమామోద్దిన్ (ర) గృహము నుండి బయటికి వచ్చినచో ఆ మహాపురుషున్ని గూర్చి తెలుసుకోవలనే తపన నాలో కల్గుచుండెను. అందుకే వారి రాక కోసం ఎదురు చూస్తున్నాను. మౌల్వి గారు ప్రాంగణంలోకి రాగానే ఈ పద్యాలు ఏ మహా పురుషునివి. వారు ఏ యుగానికి చెందినవారని నేను ప్రశ్నించగా, మౌల్వి గారు (ర) ఈ వ్యక్తి పేరు మౌల్వి గులాం అహ్మద్. వారు తానే మసీహ్ మరియు మహ్ది నని కూడ వాగ్ధనం చేసినారని, గుర్ధాస్‌పూర్ జిల్లా ఖాదియాన్ గ్రామములో నేటికి యున్నారని సమాధానం ఇచ్చిరి. ఆ సమధానం వినినా వెంటనే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)గారి కోసం నా నోటి నుండి వచ్చిన మొదటి పదం,”

“ప్రపంచ మొత్తములో వీరిని మించిన ముహమ్మద్ ప్రవక్త అభిమాని మరొకరు లేరు కావచ్చును.”

(హయాతె ఖుదూసి పుట 16-18)

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అనుచర వర్గంలో ఒకరు ముహమ్మద్ అబ్దుల్లాహ్ గారు ఉండేవారు, వారు ఉన్నత చదువులు చదువక పోయినను, సమయస్పూర్తితో సమాధానం ఇచ్చే వారి లక్షణం వలన వారిని ఆచార్యులని పిలుచుకొనే వారు. వారు చాలా స్వచ్ఛత గలవారు. కాని క్రోపము, ఉద్రేకముల సమయంలో అప్పుడప్పుడు వారు తమ సమతూల్యతను పోగొట్టుకునే వారు. ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి సమావేశ మందిరంలో ఒక అనుచరుడు ఫలాన చోట, ఫలాన వ్యతిరేకుడు హుజుర్ గారిని ఉద్దేశించి చాలా చులకనగా మాట్లడినాడు, దూషించినాడని, తెల్పగా ఈ ఆచార్యుల వారు చాలా ఉద్రేకమునకు లోనై, ఒకవేళ అక్కడ నేను ఉన్నచో అతని తలను పగల కొట్టె వాడినని సమాధానం ఇచ్చిరి. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అలా చేయకుడదని, మనము సహనం, ఓర్పు రెండింటినీ ప్రదర్శించాలని వారికి నచ్చజెప్పిరి. అందుకు ఆ ఆచార్యుల వారు కోపంలో ఉన్నందున ఆవేశంతో ఇలా అనిరి. వా! మీ నాయకున్ని (హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను) ఎవరైన ఏమైన అన్నచో వెంటనే వారిని ముబాహిల కోసం ఆహ్వానించి, వారిని నరకమునకు పంపుతారు. కాని మేము మాత్రం మా గురువుని ఎవరైన, ఏమైన అన్నచో సహనం వహించలా?.

ఆచార్యుల వారు ఇక్కడ దురుసుగా వ్యవహరించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను మించి సహనం పాటించిన వారు ఈ ప్రపంచములో ఎవరున్నారు?, ఎక్కడున్నారు?, అయినా కూడ ఈ చిన్న వాక్యము ద్వారా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారికి గల అభిమానం బహిర్గతమవుతుంది. ఇందుకు ఉదా॥ ఈ ప్రపంచములో మరెక్కడా మనకు లభించదు.

హజ్రత్‌ముహమ్మద్ (స) గారి పట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఎంతో పౌరుషం ఉండేది. చూపరులకు పదునైన ఖడ్గంలా కనిపించేది. ఈ క్రమంలో ఒక వాక్యము వినిపించెదను. ఇది ఒక ముస్లిమేతర ధార్మిక నాయకుడిని వాక్యం. అతడు ఆ కాలంలో ఎంతో, ధైర్యంగా హజ్రత్ ముహమ్మద్ (స) కు వ్యతిరేకముగా దూషణలు చేసేవారు. అతని నాలుక వారి (స) కు వ్యతిరేకముగా కత్తెర వలె పని చేసేది. ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) రైలు కోసం ఎదురు చూస్తూ స్టేషన్‌లో కూర్చుండిరి. ఆ వ్యక్తి వారి వద్దకు వచ్చి వారి (అ) కి సలాము చేసెను. అతని సలాంకు హుజూర్ (అ) ఎలాంటి సమాధానం ఇవ్వకుండా తమ దృష్టిని మరొక వైపు త్రిప్పుకొనిరి. అతడు రెండవసారి రెండవ వైపుకు తిరిగి సలాం చేసేను. అయినా కూడ హుజూర్ (అ)గారు మౌనం పాటించిరి. అందుకు ఆ ముస్లిమేతర ధార్మిక పండితుడు నిశబ్దంగా వెనుదిరిగి వెళ్ళి పోయెను. అక్కడ వున్న అనుచరులలో ఒకరు బహుశా హుజూర్ గారు అతని సలామును వినలేదు కావచ్చునని భావించి, హుజూర్ సన్నిధికి వెళ్ళి, హుజూర్ ఫలాన వ్యక్తి మీకు సలాములు తెల్పినాడు అని విన్నవించెను. ఆ అనుచరుడి నోటి వెంట ఆ పదాలు వినగానే

“మన ప్రవక్తను దూషించుచూ, నాకు సలాములు తెల్పుచున్నాడా,”

అని హుజూర్ (అ) ఆవేశంతో సమాధానం ఇచ్చిరి.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz